بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّی عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు:
సయ్యద్ రసూల్ నియాజ్
ఉపసంపాదకులు:
ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక

Weekly BADAR
Qadian

సంపుటి 6
సంచిక 26
వార్షిక చందా 575/-రూ॥

www.akhbarbadrqadian.in

01 జులై, 2021 క్రీ, శ. 01 వఫా 1400 హి, శ.
20 జుల్ ఖఅదా 1442 హి, ఖ.


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*.

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَلِلّٰہِ مُلۡکُ السَّمٰوٰتِ وَالۡاَرۡضِ
وَمَا بَیۡنَہُمَا ؕ یَخۡلُقُ مَا یَشَآءُ ؕ
وَاللّٰہُ عَلٰی کُلِّ شَیۡءٍ قَدِیۡرٌ ○

అనువాదం: భూమ్యాకాశముల మధ్య నున్నదంతయు అల్లాహ్‌దే. వాటిపై అతనికే అధికారమున్నది. అతడు అనుకున్నది పుట్టించును. అన్నింటిని చేయుశక్తి అల్లాహ్‌కు యున్నది. ( మాయిదా: 18).

నసీబైన్ ప్రజాప్రతి హజ్రత్ మసీహ్‌కు (మసీహ్ తన అవిశ్వాస జాతి చేతిలో బాధలు అనుభవిస్తున్నందున) మీరు మా వద్దకు రండి అని లేఖ వ్రాసిన విషయం కూడ మాకు తెలిసింది. అందుకే సిలువపై నుండి సురక్షితముగా బయటపడిన తరువాత వారు ఆ ప్రాంతానికి చేరుకొని ఆ దురదృష్ట వంతుల చేతి బాధల నుండి ముక్తిని పొందారు.

**ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.**

### మసీహ్ (అ) సిలువపై మృతి చెందలేదు:-

మసీహ్ (అ) అసలు సిలువపైనే మృతి చెందలేదు, మూడు రోజుల తరువాత ప్రాణం పోసుకొని ఆకాశం పైకే వెళ్ళలేదు అనే ఈ ఒక్క ఆధారంతోనే క్రైస్తవ ధర్మ మూల సిద్ధాంతం నిరాధారమై పోతుంది. అప్పుడు మరల మసీహ్ దేవుడని, ప్రజల పాప విమోచనం కోసం రక్తాన్ని చిందించాడు అని ప్రతిపాదించే సిద్ధాంతం కూడ అసత్యమైపోతుంది. ఫలితముగా ముసల్మానులలో వ్యాప్తి చెందిన తప్పుడు భావాలు (మసీహ్ ప్రాణాలతో ఆకాశంపైకి వెళ్ళినారని, తరువాత కాలంలో వారు క్రిందికి దిగి వస్తారనే విశ్వాసం వలన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తీవ్రమైన అప్రతిష్ట కల్గుతుంది. వాస్తవానికి చూసినచో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత హుజూర్ (స) ఆమోధిత ముద్ర లేకుండా ఎలాంటి నూతన మరియు పురాతన ప్రవక్త రాలేరు.) కూడ చెరిపి వేయబడుతాయి. అలా ఖుర్ఆన్ షరీఫ్ యొక్క స్వచ్ఛమైన, పవిత్రమైన బోధనలు సరియైనవి అని నిరూపించబడుతాయి. ఎందుకనగా ఫలమ్మ తవఫ్ఫైతని అని మసీహ్ అలైహిస్సలాం అంగీక రించిన అంగీకారము ఎంతో స్పష్టముగా పవిత్ర ఖుర్ఆన్‌లో పొందు పర్చడం జరిగింది. కావున దానిని ఎవరు కూడ తిరస్కరించలేరు.

### మసీహ్ మరణ ఆంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించదానికి గల కారణం:-

మసీహ్ మరణ ఆంశంపై మేము ఎందుకు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తున్నాము అనగా, వారి మరణం నిరూపించ బడడంతో క్రైస్తవ ధర్మం కూడ మృతి చెందుతుంది. ఈ ఉద్దేశంతోనే నేను " మసీహ్ హిందుస్తాన్ మే " అనే పుస్తకంలో ఈ ఆంశాలను లిఖించడం ప్రారంభించాను. ఈ క్రమంలోనే నేను ఆయా ఆంశాలకు తగిన ఆధారాలను సేకరించడం కోసం మన జమాఅత్‌కు చెందిన కొందరు వ్యక్తులను ఆయా ప్రాంతాలకు పంపి అక్కడ ఉన్నటు వంటి గుర్తులను, ఆనవాళ్ళను తెప్పించాలని భావిస్తున్నాను. కావున ఆ ఉద్ధేశాన్ని దృష్టియందుంచుకొనియే మేము ఈ జల్సాను నిర్వహిస్తున్నాము. తద్వారా వారిని నేను పంపించడానికి ముందు, వారందరు క్షేమముగా ఈ శుభప్రదమైన ప్రయాణాన్ని కొనసాగించి, విజవంతముగా వారు తిరిగి రావాలని మనం అందరం కలసికట్లుగా వారి కోసం దుఆలు చేయాలి.

### సిలువ వేయబడిన తరువాత హజ్రత్ మసీహ్ నసీబైన్ వైపు ప్రయాణించడం:-

ఒకవేళ ఈ ప్రయాణం చేయాలని నిర్ణయించ బడకున్నను, ఒకవేళ ప్రయాణం చేయకున్నను దేవుడు తన దయానుగ్రహలతో ఈ ఆంశంలో ఎన్నో సాక్ష్యా ధారాలు లభిస్తాయనే నమ్మకం నాకు ఉన్నది. వాటిని వ్యతిరేకుల కలములు, నోటి వాక్కులు ఏ మాత్రం రద్దు చేయలేవు. కాని ఒక విశ్వాసి ఎల్లప్పుడు అభివృద్ధిని కోరుకుంటాడు. సత్యాలను, వాస్తవ పరిజ్ఞానాన్ని తెలుసు కోవాలనే ఆకలి దప్పికలతో ఉంటాడు. ఎన్నడు కూడ పూర్వాధారాలపైనే సంతృప్తి చెందడు. అందుకే సాధ్యమైనంత వరకు ఎన్ని ఆధారాలు, ఎన్ని నిదర్శనాలు లభిస్తే అంతే మంచిది అనేది మా ఆకాంక్ష. ఈ ఉద్దేశం కొరకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైనది. ఇందుకోసమే మన మిత్రులను నసీబైన్ వైపు పంపుచున్నాము. అక్కడి ప్రజాప్రతి హజ్రత్ మసీహ్‌కు (మసీహ్ తన అవిశ్వాస జాతి చేతిలో బాధలు అనుభవిస్తున్నందున) మీరు మా వద్దకు రండి అని లేఖ వ్రాసిన విషయం కూడ మాకు తెలిసింది. అందుకే సిలువపై నుండి సురక్షితముగా బయటపడిన తరువాత వారు ఆ ప్రాంతానికి చేరుకొని ఆ దురదృష్ట వంతుల చేతి బాధల నుండి ముక్తిని పొందారు. అక్కడి ప్రజాప్రతి ఒకవేళ మీరు మా వద్దకు వచ్చినచో మీకు సేవ చేయు భాగ్యము ను మేము కూడ పొందుతాము, పైగా ఇప్పుడు నేను అనారోగ్యంతో ఉన్నాను, నా కొరకు ప్రార్థించండి అని కూడ లేఖలో వ్రాసినట్లు మాకు తెలిసింది. ఈ విషయం మాకు ఆంగ్ల గ్రంథాల ద్వారా తెలిసినప్పటికి, ఇస్లామీయ చారిత్రాత్మక గ్రంథమైన రోజతుస్సఫాలో ఇలాంటి భావాలను వ్యక్తపరిచే వదాలు ఉన్నట్లు కూడ మా వద్ద ఆధారాలున్నాయి. అందుకే మసీహ్ నసీబైన్ వైపు వచ్చినట్లుగా మాకు పూర్తి నమ్మకం ఉన్నది. మరల ఆ మార్గాల ద్వారానే భారతదేశానికి వచ్చారు. సర్వజ్ఞానం అల్లాహ్ తాలాకే గలదు. కాని ఈ ప్రయాణం వలన ఇన్షా అల్లాహ్ వాస్తవము పూర్తిగా బయటికి వస్తుందని, వ్యవహారమంతయు స్పష్టమవుతుందని నా మనస్సు సాక్ష్యమిస్తున్నది. బహుశా ఈ ప్రయాణంలో పూర్వపు లేఖనాలు కూడ బహిర్గతం కావచ్చును, శిలా స్థూపాలు కూడ వెలుగులోకి రావచ్చును. వాటి ద్వారా మసీహ్ అలైహిస్సలాం చేసిన ఈ ప్రయాణంను గూర్చి కూడ కొన్ని ఆధారాలు దొరకవచ్చును. లేదా మసీహ్ అనుచరులలో ఎవరి సమాధిని గూర్చి అయినా తెలియ వచ్చును. బహుశా ఇలాంటి మరేవైన ఆధారాలు కూడ లభించ వచ్చును. అవి మా సిద్ధాంతాన్ని బలపర్చవచ్చును. ఇందుకోసమే మేము మన జమాఅత్ నుండి ముగ్గురు వ్యక్తులను ఈ కార్యదీక్షత కోసం ప్రయాణం కోసం పంపుచున్నాను. వారి కొరకు నేను ఒక అరబి రచన కూడ చేయాలని భావిస్తున్నాను. అది ప్రచారానికి పనికి వస్తుంది. వారు వెళ్ళుచున్న మార్గంలో ఆయా రచన ప్రతులను పంచి పెట్టుకుంటు పోతారు. ఇలా ఈ ప్రయాణం ద్వారా మన జమాఅత్ గూర్చి ప్రచారం కూడ కొనసాగుతుంది.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 305-306, ప్రచురణ 2006).

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

### మృతదేహాన్ని రాత్రి వేళలో ఖననం చేయడం:-

(1351) హజ్రత్ జాబిర్ రజి ఇలా ఉల్లేఖించారు. ఉహద్ యుద్ధం జరుగుతున్న తరుణంలో నా తండ్రి ఒక రాత్రివేళ నన్ను పిలిపించి నాతో ఇలా అన్నారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మిత్రులలో మొదట అమరులయ్యే వారితోనే బహుశా నేను కూడ అమరుడిని అవుతానని నాకు అనిపిస్తుంది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత నేను నిన్నే అమితముగా ప్రేమిస్తున్నాను. నాపై కొంత అప్పు ఉన్నది, దానిని చెల్లించుము. మీ సోదరిమణులను బాగుగా చూసుకొనుము అని హితబోధ చేశారు. మరుసటి రోజు యుద్ధం ప్రారంభం కాగానే ముందుగా మా తండ్రిగారే అమరులైనారు. నేను వారిని సమాధి చేశాను. వారితో పాటు మరొకరు కూడ కలిపి సమాధి చేయబడ్డారు. ఆ తరువాత కాలంలో నా తండ్రితో పాటు మరొకరిని సమాధి చేయడంను నేను తట్టుకోలేక పోయాను. అందుకే నేను ఆరు నెలల తరువాత వారిని మరొక చోట సమాధి చేయుటకు బయటికి తీయగా, వారు అమరులైన రోజు ఏవిధముగా ఉన్నారో అదే విధముగా ఆరు నెలల తరువాత కూడ ఉన్నారు. కేవలం వారి చెవులలో మాత్రమే మార్పు కనిపించినది.

⌑ హజ్రత్ సయ్యద్ జైనులాబిదీన్ వలి ఉల్లాహ్ షా రజియల్లాహ్ అన్‌హు ఇలా తెలిపారు: హజ్రత్ జాబిర్ రజి చేసిన ఈ పని వారి వ్యక్తగతమైన పనిగా భావించడం జరుగుతుంది. అనగా వారి మనోభావాలకు చెందిన ఉద్వేగం ఇది. కావున వారి ఈ పనిని ఆధారము చేసుకొని ఎలాంటి ఫత్వాలు జారి చేయలేము. కొందరు ధర్మశాస్త్ర పండితులు ఒకసారి మృతదేహాన్ని సమాధి చేసిన తరువాత మరల బయటకు తీయకూడదనే అభిప్రాయాన్ని కల్గియున్నారు. ప్రత్యేకించి ఇమాం బుఖారి రహ్మాహుల్లాహ్ తాలా పై అభిప్రాయాన్ని ఏకీభవించలేదు. (సహి బుఖారి, కితాబుల్ జనాయిజ్ సంపుటి 2, ప్రచురణ 2006, ఖాదియాన్).

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

గత జుమా ప్రసంగంలో హజ్రత్ ఉమర్ రజియల్లాహు తాలా అన్హు ప్రస్తావన కొనసాగుచుండెను. అదే విధముగా వారు పాల్గొన్న యుద్ధాలు మరియు సైనిక దాడుల ప్రస్తావన కూడ కొనసాగుచుండెను. ఈ క్రమంలోనే అహమరుల్ అస్వద్ యుద్ధంను గూర్చి ఈ విధముగా పేర్కొనడం జరిగింది. ఉహద్ యుద్ధం తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు తిరుగు ప్రయాణం ప్రారంభించారు. అవిశ్వాసులు మక్కా మార్గమును అనుసరించారు.

చూడడానికి ఖురైష్‌ల సైన్యం మక్కా వైపు ప్రయాణమైనది. కాని వారు ఇలా ముసల్మానులను మోసం చేయడానికే చేస్తున్నారని ఎందుకు భావించకూడదు?, ఒకవేళ వారు అకస్మత్తుగా తిరిగి వచ్చి దొంగదెబ్బతీస్తూ రాత్రివేళ మదీనాపై దాడి చేసినచో? ఈ ఆలోచనలే అందరి మదిలో కదలాడసాగాయి. అందువలనే ఆ రోజు రాత్రి మదీనాలో కాపాల నిర్వహించడం జరిగింది.

ఖురైష్‌ల ఈ నిర్ణయమును గూర్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియగానే హుజూర్ (స) హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజిలను పిలిపించి వారితో ఈ విషయమును గూర్చి చర్చించారు. అందుకు ఇరువురు కూడ శత్రువులను వెంబడించడమే ఉత్తమము అని సమాధానం ఇచ్చారు.

హుజూర్ (స) " ఇప్పటికైన ఇస్లాం పట్ల శత్రుత్వాన్ని వీడి, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అధికారమును స్వీకరించినచో మీరు క్షేమముగా ఉంటారు, ముసల్మానులు తిరిగి వెనుకకు వెళ్ళిపోతారు అని బనూ ముస్తలిఖ్ వారిలో ప్రకటన చేయమని" హజ్రత్ ఉమర్ రజిను ఆదేశించారు. కాని వారు అట్టి ప్రకటనను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, యుద్ధానికి సిద్ధమైపోయారు.

హుదేబియా ఒప్పందమును గూర్చి నిబంధనలు వ్రాసుకుంటున్నారు. ఆ సమయంలో మక్కాకు చెందిన ఖురైష్‌ల రాయబారి సుహైల్ బిన్ ఉమర్ కుమారుడు అబూ జందల్ భేడీలు మరియు గొలుసులతో బంధించబడిన స్థితిలో అక్కడికి చేరుకున్నారు. ఆ నవయువకుడు ఇస్లాంను స్వీకరించినందున మక్కావారు అతనిని బంధించారు. చాలా ఘోరమైన శిక్షలకు గురి చేశారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాకు చాలా దగ్గరిలోనే ఉన్నారనే విషయాన్ని తెలుసుకొని, ఏదో విధముగా మక్కా వారి చెరలోనుండి తప్పించుకొని ఆ బంధించబడిన గొలుసులతోనే, క్రింద పడుతూ, లేస్తూ హుదేబియా ప్రాంతానికి చేరుకున్నాడు.

ముసల్మానులు ఆ దృశ్యాన్ని చూస్తున్నారు. ధార్మిక పౌరుషం వలన వారి కళ్ళు రక్తంతో నిండిపోయాయి. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు తమ కోపాన్ని అణుచుకొని మౌనంగానే కూర్చుండిపోయారు. కాని హజ్రత్ ఉమర్ రజి ఆ ఆవేశాన్ని తట్టుకోలేపోయారు.

హుదైబియహ్‌కు వెళ్లి అప్పటికి దాదాపు 20 రోజులు గడిచెను. తిరుగు ప్రయాణములో వారు అస్ఫాన్ సమీపములో గల కురావుల్ ఘమీమ్ ప్రాంతమునకు చేరుకొనిరి. అస్ఫాన్ మక్కా నుండి 103 కిలో మీటర్ల దూరములో వున్నది. కురావుల్ ఘమీమ్ ప్రాంతము అస్ఫాన్ నుండి 8 మైళ్ల దూరాన వున్నది. అది రాత్రి పూట అయినను వారు సల్లం ప్రటకన చేయించి అనుచరులను సమావేశపరిచారు. అప్పుడు వారింకా ఇట్లు తెలిపిరి. నేటి రాత్రి నాపై ఒక అధ్యాయము అవతరించినది. అది ప్రపంచ వస్తువులలో అన్నిటికంటే ఎక్కువ నాకు ఇష్టమైనది. అదిట్లు గలదు. అనగా ఫత్‌హ్ అధ్యాయము.

ఈ ప్రస్తావన ఇంకా కొనసాగుతుంది. అనగా హజ్రత్ ఉమర్ ప్రస్తావన ఇక ముందు కూడ కొనసాగును. కొందరు మృతుల గురించి ప్రస్తావించి వారి జనాజ నమాజులు చదివిస్తాను. వీరిలో మొదటి ప్రస్తావన జాద్‌నవేసీ (సంక్షిప్త లేఖన) ఇంచార్జి అయిన గౌ॥ మలిక్ ముహమ్మద్ యూసుఫ్ సలీమ్ గారిది. 86 సం॥ల వయసులో వీరు మృతి చెందారు. రెండవ ప్రస్తావన గౌ॥ షుఐబ్ అహ్మద్ వాఖిఫె జిందగీ గారిది. వీరు కీ॥శే॥ బషీర్ అహ్మద్ కాలాఅఫ్గానాం దర్వేష్ ఖాదియాన్ గారి కుమారులు. 56 సం॥ల వయసులో వీరు మృతి చెందారు.మరో ప్రస్తావన మఖ్సూద్ అహ్మద్ భట్టి ముబల్లిఘ్ సిల్సిలహ్ ఖాదియాన్ గారిది. వీరు మే 18వ తేదీన 52 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 04 జూన్ 2021, ( 04 ఎహసాన్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

గత జుమా ప్రసంగంలో హజ్రత్ ఉమర్ రజియల్లాహు తాలా అన్హు ప్రస్తావన కొనసాగుచుండెను. అదే విధముగా వారు పాల్గొన్న యుద్ధాలు మరియు సైనిక దాడుల ప్రస్తావన కూడ కొనసాగుచుండెను. ఈ క్రమంలోనే అహమరుల్ అస్వద్ యుద్ధంను గూర్చి ఈ విధముగా పేర్కొనడం జరిగింది. ఉహద్ యుద్ధం తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు తిరుగు ప్రయాణం ప్రారంభించారు. అవిశ్వాసులు మక్కా మార్గమును అనుసరించారు. కాని హుజూర్ (స) కు మక్కావారు మరల అకస్మాత్తుగా దాడి చేయాలనుకుంటున్నారనే విషయం తెలిసింది. అందుకు హుజూర్ (స) తమ అనుచరులను తీసుకొని అహమరుల్ అస్వద్ అనే ప్రాంతం వరకు వెళ్ళారు. ఈ అహమరుల్ అస్వద్ ప్రాంతం మదీనా నుండి 6 మైళ్ళ దూరంలో ఉంటుంది.

ఈ యుద్ధంను గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి గారు పేర్కొన్న విషయాలలో కొంత భాగాన్ని మీ ముందు చదివి వినిపిస్తాను.

చూడడానికి ఖురైష్‌ల సైన్యం మక్కా వైపు ప్రయాణమైనది. కాని వారు ఇలా ముసల్మానులను మోసం చేయడానికే చేస్తున్నారని ఎందుకు భావించకూడదు?, ఒకవేళ వారు అకస్మత్తుగా తిరిగి వచ్చి దొంగదెబ్బతీస్తూ రాత్రివేళ మదీనాపై దాడి చేసినచో? ఈ ఆలోచనలే అందరి మదిలో కదలాడసాగాయి. అందువలనే ఆ రోజు రాత్రి మదీనాలో కాపాల నిర్వహించడం జరిగింది. ప్రత్యేకించి అనుచరులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గృహానికి కాపాల కాసారు. ఉదయం కాగానే ఈ ఆలోచనలు ఊహాజనకం కాదని తెలిసిపోయింది. ఎందుకనగా ఖురైష్‌ల సైన్యం మదీనా నుండి కొన్ని మైళ్ళ దూరం ప్రయాణం చేసి అక్కడే బస చేసినట్లు, ఖురైష్‌ల నాయకులు ఉహద్ విజయాన్ని అవకాశముగా భావించి ఎందుకు మదీనాపై అకస్మత్తుగా దాడి చేయకూడదని వాడివేడి చర్చలు జరిపినట్లు, మరి కొందరు నాయకులు మీరు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను హత మార్చలేదు, ముసల్మానుల మహిళలను బానిసలుగా పట్టుకోలేదు, వారి యుద్ధ సంపదను కూడ దక్కించుకోలేదు, మీకు విజయం లభించినప్పుడు, వారిని

అంతమొందించే అవకాశం మీకు దొరికినప్పుడు వారు మరల శక్తిని పుంజుకోవడం కోసం మీరు వారినే ఊరికే వదిలివేసి వచ్చారు. అయినా ఇప్పటికి అవకాశం మించిపోలేదు, తిరిగి వెళ్ళిపోదాము, మదీనాపై దాడి చేద్దాం, ముసల్మానులను నామరూపాలు లేకుండా చేద్దాం అని పరస్పరం దూషించుకున్నట్లు ఫజర్ సమయాని కంటే ముందే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిసింది. అంతేగాకా వారిలో ఒక వర్గం ఇప్పటి వరకు జరిగిందాన్ని అదృష్టముగా భావించండని, తిరిగి మక్కాకు వెళ్ళిపోదాము. లేనిచో మనకు లభించిన ఈ విజయం కూడ చిన్న పాటి దాడివలన చేజారిపోవచ్చును. విజయము పరాజయముగా మారవచ్చును అని హెచ్చరించారు కూడ. కాని ఉద్రేకాన్ని కల్గియున్న యువకుల అభిప్రాయమే చెల్లుబాటు అయింది. ఫలితముగా ఖురైష్‌లు మదీనా వైపు తిరుగు ప్రయాణమైయ్యారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ విషయాలు తెలియగానే ముసల్మానులు యుద్ధానికి సిద్ధం కమ్మని వెంటనే ప్రకటన చేయించారు. ఈ ప్రకటనతో పాటు మరొక అదేశమును అనగా ఉహద్ యుద్ధంలో పాల్గొన్న ముసల్మానులు మాత్రమే బయలు దేరాలని ఇతరులెవరు బయలుదేరకూడదని ఆదేశించారు.

(ముఅజముల్ బల్దాన్, సంపుటి 2, పుట 346, అహ్మరుల్ అసద్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)( సీరత్ ఖాతమున్నబియ్యీన్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పుట 504-505)

ఒక కథనము ద్వారా మనకు తెలియు మరొక విషయమేమనగా, ఖురైష్‌ల ఈ నిర్ణయమును గూర్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియగానే హుజూర్ (స) హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజిలను పిలిపించి వారితో ఈ విషయమును గూర్చి చర్చించారు. అందుకు ఇరువురు కూడ శత్రువులను వెంబడించడమే ఉత్తమము అని సమాధానం ఇచ్చారు. (కితాబుల్ ముఘాజి లిల్ వఖ్ది, సంపుటి 1, పుట 278, ఘజ్వా ఉహద్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2013).

కావున ఉహద్ యుద్ధంలో పాల్గొన్న సైనికులలో అధికులు గాయాల పాలైనను తమ గాయాలకు కట్లు కట్టుకొని తమ ప్రియతమ ప్రవక్తను అనుసరించారు. మరల ఇలా లిఖించబడి ఉన్నది. ఆ సమయంలో ముసల్మానులు ఎంతటి ఉత్సాహం, ఉత్తేజంతో బయలు దేరారనగా విజయం సాధించిన సైన్యం శత్రువులను వెంటాడుటకు బయలుదేరినట్లుగా బయలు దేరారు. 8 మైళ్ళ దూరంను ప్రయాణించి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అహమరుల్ అస్వద్ ప్రాంతానికి చేరుకున్నారు.......అప్పటికి రాత్రివేళ కావడంతో ఆ ప్రాంతంలోనే గుడారాలు వేయమని, ఆ మైదానంలో పెద్ద ఎత్తున మంటలు వేయాలని హుజూర్ (స) సైనికులను ఆదేశించారు. అలా చూస్తుండగానే అహమరుల్ అస్వద్ ప్రాంతంలో 500లకు పైగా పెద్ద ఎత్తున మంట కుప్పలు వేశారు. ఆ మంటలు దూరం నుండి చూసేవారికి కూడ భయభ్రాంతులను కల్గిస్తున్నాయి. బహుశా ఆ సందర్భములోనే ఖజఅ వర్గానికి చెందిన ఒక అన్యారాధ నాయకుడైన మఅబద్ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి వచ్చారు. ఆపై ఉహద్‌లో ప్రాణాలు కోల్పోయిన ముసల్మానుల పట్ల ప్రగాఢ సానుభూతిని చూపించి, ఆపై అక్కడి నుండి వెళ్ళిపోయారు. మరుసటి రోజు ఆ నాయకుడు రవ్‌హా ప్రాంతానికి చేరుకోగా అక్కడ ఖురైష్‌లు గుడారాలు వేసుకొని ఉండడాన్ని మరియు మదీనా వైపు రావడానికి ఏర్పాట్లు చేసుకోవడాన్ని చూశాడు. మఅబద్ వెంటనే అబూసుఫ్యాన్ వద్దకు వెళ్ళి అతనితో ఇలా అన్నాడు. మీరు ఏమి చేస్తున్నారో మీకు తెలుసా?. దేవుని ప్రమాణం! నేను కొద్ది సమయం క్రితమే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సైన్యాన్ని అహమరుల్ అస్వద్ ప్రాంతంలో బసచేసి ఉండడాన్ని చూసి వస్తున్నాను. అంతటి ఉత్తేజం గల సైన్యాన్ని నేను ఇంతకు ముందు ఎన్నడు చూడలేదు. ఉహద్‌లో జరిగిన తప్పిదానికి వారు సిగ్గుపడుతూ, ఎంతో ఉత్సాహం, ఆవేశంతో దూసుక వస్తున్నారు. మిమ్ములను చూడగానే వారు మిమ్ములను నాశనం చేస్తారు. అబూసుఫ్యాన్ మరియు అతని మిత్రులలో మఅబద్ మాటలు ఎంతటి భయాన్ని కల్గించాయనగా, వారు మదీనాపై దాడి చేయాలనే ఆలోచనను వదిలి వేసి, మక్కా మార్గమును పట్టుకొని పారిపోయారు. ఖురైష్‌ల సైన్యం అలా పారిపోయిన విషయం తెలియగానే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దేవునికి కృతజ్ఞతలు తెలిపారు. ఆపై ఇలా అన్నారు: ఇది దేవుని భయం, దానిని అతడు అవిశ్వాసుల హృదయాలలో కల్పించాడు. ఆ తరువాత కూడ హుజూర్ (స) అహమరుల్ అస్వద్ ప్రాంతంలోనే రెండు మూడు రోజుల వరకు బస చేసి వచ్చారు. (సీరత్ ఖాతమున్నబియ్యీన్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పుట 504-505)

బనూ ముస్తలిఖ్ యుద్ధం. ఈ యుద్ధం హిజ్రి 5వ సంవత్సరం, షఅబాన్ మాసంలో జరిగింది. ఈ యుద్ధాన్నే మురైసీ యుద్ధమని కూడ అంటారు. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఈ యుద్ధంను గూర్చి ఈ విధముగా వ్రాసారు: ఖురైష్‌ల వ్యతిరేకత రోజు రోజుకు భయంకర రూపాన్ని దాల్చుకొంటున్నది. వారు తమ దుశ్చర్యల వలన అరబ్‌కు చెందిన అనేక తెగల వారిని ఇస్లాం మరియు ఇస్లాం స్థాపకులను వ్యతిరేకించునట్లు చేశారు. కాని ఇప్పుడు వారి శత్రుత్వం మరో భయంకర పన్నాగానికి దారి తీసింది. అదేమనగా హిజాజ్‌కు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి తెగలవారు ముందుగా ముసల్మానులకు అనుకూలముగా ఉన్నప్పటికి ఖురైష్‌ల ఎత్తుగడల వలన వారు కూడ ముసల్మానులను వ్యతిరేకించడం ప్రారంభించారు. ఈ వ్యవహారంలో ముందుకు వచ్చిన ప్రముఖ తెగ అయినా బనూ ఖుజాఅ లోని ఒక ఉపశాఖగా పేరుపొందిన బనూ ముస్తలిఖ్ వారు. వీరు ఏకముగా మదీనాపైనే దాడి చేయుటకు ఏర్పాటు చేసుకున్నారు. వారి నాయకుడైన హారిస్ బిన్ అబి జిరార్ కూడ ఆ ప్రాంతంలో ఉన్నటు వంటి ఇతర తెగలవారిని కలిసి ఆయా తెగల వారిని కూడ తమలో కలుపుకున్నాడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ విషయం తెలియగానే హుజూర్ (స) ముందు జాగ్రతగా తమ అనుచరుడైన బురైదా బిన్ హుసైబ్ రజిను అక్కడి పరిస్థితులను తెలుసుకొని రమ్మని బనూ ముస్తలిఖ్ తెగ వైపు పంపించారు. వీలైనంత త్వరలో వచ్చి అక్కడి పరిస్థితులను గూర్చి తెలియజేమని కూడ ఆదేశించారు. బురైదహ్ అక్కడికి వెళ్ళి చూడగా, వాస్తవానికి కూడ వారు ఒక పెద్ద సైన్యాన్ని తయారు చేసుకొని మదీనాపై దాడి చేయుటకు ఉత్సాహంతో ఉగ్రూగుతలూరుతున్నారు. వెంటనే బురైదహ్ రజి తిరిగి వచ్చి అక్కడి పరిస్థితులను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వివరించారు. అందుకు హుజూర్ (స) అలవాటు ప్రకారంగా ముసల్మానులు ముందడుగులో ఉండడం కోసం బనూ ముస్తలిఖ్ తెగవైపు ప్రయాణించండి అని ప్రోత్సహించారు. ఈ యుద్ధం కొరకు చాలా మంది అనుచరులు బయలుదేరారు. అనుచరులతో పాటు గతంలో ఎన్నడు పాల్గొనని సంఖ్యలో కపట విశ్వాసులు కూడ పాల్గొన్నారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ వెనుకాల అబూజర్ ఘిఫ్ఫారి రజిను ఇతర కథనాల ప్రకారం జైద్ బిన్ హారిస రజిను మదీనాకు అమీర్‌గా నియమించారు. ఆపై అల్లాహ్ పేరుతో షఅబాన్ మాసం, హిజ్రి 5వ సంవత్సరం మదీనా నుండి బయలు దేరినారు. సైన్యంలో కేవలం 30 గుర్రాలు మాత్రమే ఉన్నాయి. కాని ఒంటెల సంఖ్య మాత్రం అధికముగానే ఉన్నది. ఆయా గుర్రాలు, ఒంటెలపైనే ముసల్మానులు కలసి మేలసి ఒకరి తరువాత మరొకరు ప్రయాణాలు చేశారు. మార్గమధ్యలో ముసల్మానులకు శత్రువుల గూఢాచారి కనిపించాడు. ముసల్మానులు అతడిని పట్టుకొని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో ప్రవేశపెట్టారు. హుజూర్ (స) అతడు గుడాచారియే అని నిర్ధారించుకున్న తరువాత శత్రువుల స్థితిని, సంఖ్యను వంటి వాటిని గూర్చి అడిగి తెలుసుకొనుటకు ప్రయత్నించారు. కాని అతడు చెప్పడానికి నిరాకరించాడు. పైగా అతడి వ్యవహారం కూడ అనుమానస్పదముగా ఉన్నది. కావున యుద్ధ నియమావళి ప్రకారం హజ్రత్ ఉమర్ రజి అతడిని హత్య చేశారు. ఆ తరువాత ముసల్మానుల సైన్యం ముందుకు కదిలింది. బనూ ముస్తలిఖ్ వారికి ముసల్మానులు వేగంగా వస్తున్న విషయం తెలియగానే, పైగా వారి గుడాచారి పట్టుబడడంతో అతడు హత్య చేయబడ్డాడని తెలియగానే వారికి భయం పట్టుకున్నది. ఎందుకనగా వారి ముఖ్యఉద్దేశమేమనగా, అవకాశం దొరకగానే అకస్మత్తుగా మదీనాపై దాడి చేయడం. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు జాగ్రత వలన ముసల్మానులకు వారి పన్నాగం తెలిసిపోయింది. కావున ఇప్పుడు వారు లాభానికి బదులు నష్టాన్ని చవి చూడవలసి వస్తుంది. వారు ఎంతగా భయాందోళనలకు గురి అయ్యారనగా,

వారికి సహాకరించుటకు వచ్చినటు వంటి ఇతర తెగలవారు దేవుని ఈ ఎత్తుగడ వలన భయాందోళనకు గురై వెంటనే వారిని వదిలిపెట్టి తమ తమ ఇళ్ళకు వెళ్ళిపోయారు. కాని బనూ ముస్తలిఖ్ వారికి ఖురైష్‌లు ముసల్మానులకు వ్యతిరేకముగా చేసిన ఉపోద్ఘాతం ఎంత పిచ్చోళ్లను చేసిందనగా, వారు యుద్ధం చేయాలనే ఆలోచనను కూడ వదిలివేయలేక పోయారు. అందుకే వారు అంత జరిగినా కూడ ముసల్మానులతో యుద్ధం చేయుటకు అన్ని విధాలుగా సిద్ధమై పోయారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ ముస్తలిఖ్ తెగవారు గుడారాలు వేసుకున్న ప్రాంతానికి చేరువలో ఉన్న మురైసీకి చేరుకోని అక్కడ గుడారాలు వేయాలని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముసల్మానులను ఆదేశించారు. మురైసీ అనే ఈ ప్రాంతం సముద్రపు తీరంలో మక్కా మరియు మదీనాల మధ్యలో ఉంటుంది. ఆ తరువాత హుజూర్ (స) సైనికులను సిద్ధం చేసి, నాయకులకు పతాకములను అప్పగించిన తరువాత కూడ హుజూర్ (స) " ఇప్పటికైన ఇస్లాం పట్ల శత్రుత్వాన్ని వీడి, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అధికారమును స్వీకరించినచో మీరు క్షేమముగా ఉంటారు, ముసల్మానులు తిరిగి వెనుకకు వెళ్ళిపోతారు అని బనూ ముస్తలిఖ్ వారిలో ప్రకటన చేయమని" హజ్రత్ ఉమర్ రజిను ఆదేశించారు. కాని వారు అట్టి ప్రకటనను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, యుద్ధానికి సిద్ధమైపోయారు. మరల ఇలా లిఖించబడింది. ఆ యుద్ధంలో మొదటి బాణాన్ని ఆయా తెగల వారే సంధించారు. వారి ఈ దుశ్చర్యను చూసి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ యుద్ధాన్ని ప్రారంభించండి అని అనుచరులను ఆదేశించారు. యుద్ధాన్ని వారే అనగా శత్రువులు, వ్యతిరేకులు ముందుగా ప్రారంభించారు. కొంత సమయం వరకు ఇరు పక్షాల మధ్య చాలా వేగంగా బాణాల వర్షం కురిసింది. ఆ తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక్కసారిగా మూకుమ్మడిగా దాడి చేయండని ముసల్మానులను ఆదేశించారు. అందుకు ముసల్మానులు ఒక్కసారిగా దాడి చేశారు. అలా మూకుమ్మడిగా చేసిన దాడి వలన శత్రువులు ఎదురు నిలబడలేక పోయారు. ఆ సమయంలో ముసల్మానులు ఎంతో చాకచక్యముగా వారిని ఎంతగా చుట్టుముట్టారనగా, వారి జాతి వారందరు ఇక ఏమి చేయలేక ఆయుధాలను పడేసి లొంగిపోయారు. కేవలం 10 మంది శత్రువులు, ఒక ముసల్మానుడి మృతితో భయంకర రూపాన్ని దాల్చిన ఈ యుద్ధం ముగిసిపోయింది.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ గారు సీరత్ ఖాతమున్న బియ్యీన్‌లో ఈ విధముగా వ్రాసారు: ఈ సందర్భములో మరొక విషయాన్ని తెలియజేయాలి. ఈ యుద్ధమును గూర్చి సహి బుఖారిలోని ఒక కథనములో బనూ ముస్తలిఖ్ తెగవారు తమ జంతువులకు నీళ్ళుత్రాగిస్తున్న వేళలో వారిపై ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దాడి చేశారు అని వ్రాసి ఉన్నది. నిశితముగా పరిశీలించినచో ఈ కథనము చరిత్ర కారుల అభిప్రాయానికి భిన్నముగా ఏమియు లేదు. వాస్తవమేమనగా ఈ రెండు కథనాలు రెండు వేరు వేరు సందార్భలకు చెందినవి. అనగా నిజానికి ముసల్మానుల సైన్యం బనూ ముస్తలిఖ్ తెగ సమీపంనకు చేరుకున్న సమయంలో వారికి ముసల్మానుల సైన్యం వస్తుందని మాత్రమే తెలుసుగాని, ఇంత సమీపంలోకి వచ్చిందని తెలియక, వారు సాధారణ స్థితిలో వేరు వేరుగా ఉన్నారు. ఈ విషయాన్ని గూర్చియే మనకు బుఖారి కథనము తెల్పుచున్నది. కాని వారికి ముసల్మానులు చాలా దగ్గరి వరకు చేరుకున్నారని తెలియగానే వారు తమ ముందస్తు ప్రణాళిక ప్రకారం వెంటనే యుద్ధానికి సిద్ధం అయ్యారు. ఈ స్థితిని గూర్చియే చరిత్ర కారులు ఇక్కడ పేర్కొన్నారు. ఈ విభేదానికి అల్లామా ఇబ్నే హాజర్ మరియు ఇతర పరిశోధకులు ఈ వివరణను ఇచ్చారు. ఇదే నిజమని అర్థమవుతుంది.

(సీరత్ ఖాతమున్నబియ్యీన్, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి పుట 557-559).

బనూ ముస్తలిఖ్ యుద్ధం నుండి తిరిగి వెళ్ళుచుండగా ఒక ఘటన జరిగింది. సహి ముస్లిం దానిని ఈ విధముగా పేర్కొన్నది. హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజి ఈ విధముగ ఉల్లేఖించారు: మేము దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి ఒక యుద్ధంలో పాల్గొన్నాము. అనగా బనూ ముస్తలిఖ్‌లో, ముహాజిర్లలో ఒకరు అన్సార్‌లకు చెందిన ఒక అనుచరుడి వీపుబాగంలో కొట్టాడు. అందుకు ఆ అన్సార్ వ్యక్తి ఓ అన్సార్‌లారా! అని, ముహాజిర్ వ్యక్తి ఓ ముహాజిర్‌లారా! అని పిలుచుకున్నారు. అనగా ఇరువురు తమ తమ వారిని తమ సహాయం కొరకు పిలుచుకున్నారు. ఈ విషయం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిసింది. హుజూర్ (స) వారి అరుపులను విన్నారు. అందుకు హుజూర్ (స) ఈ మూర్ఖపు కాలపు పిలుపులు ఎక్కడి నుండి వస్తున్నాయి? అని అడిగారు. అందుకు అనుచరులు ఓ రసూలుల్లాహ్! ముహాజిర్‌లలో ఒకరు అన్సార్ వ్యక్తి వీపుపై కొట్టారు అని తెలిపారు. అప్పుడు హుజూర్ (స) ఈ విషయాన్ని ఇంతటితోనే వదిలి వేయండి. ఇది చెడ్డ అలవాటు. పనికి రాని విషయాలు, చిన్న చిన్న వాటికే ఎందుకు తగాదాలు, గొడవలు పడుచున్నారు అని మందలించారు. అబ్దుల్లాహ్ బిన్ ఉబై కూడ అక్కడే ఉన్నాడు. అతనికి ఈ విషయం తెలియగానే అతడు ఇలా అన్నాడు. మొత్తానికి ముహాజిర్‌లు అన్సార్ వ్యక్తిని వీపుమీద కొట్టాడు. అది ఒక దెబ్బయేగాని, రెండు దెబ్బలేగాని. దేవుని ప్రమాణం! ఒకవేళ మనం మదీనాకు వెళ్ళిన తరువాత తప్పకుండా గౌరవనీయ వ్యక్తి నవూజుబిల్లాహ్ తక్కువ స్థాయి గల వ్యక్తిని మదీనా నుండి బయటికి పంపించును అని అన్నాడు. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఓ రసూలుల్లాహ్! మీరు నాకు అనుమతి ఇచ్చినచో నేను ఈ కపట విశ్వాసి తల నరుకుతాను అని విన్నవించుకున్నారు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వదిలి వేయుము. లేనిచో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ప్రజలనే హతమార్చు కుంటున్నారని ప్రజలు మాట్లాడుకుంటారు అని నచ్చజెప్పారు.

(సహి ముస్లిం, కితాబుల్ బిర్రు, వస్వలాత్, బాబ్ నసరుల్ అఖ్ జాలిమా వ మజ్‌లూమా హదీస్ 6583)

ఈ ఘటనను గూర్చి సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో ఈ విధముగా పేర్కొనడం జరిగింది. ఈ విషయాన్ని నేను గతంలో కూడ ప్రస్తావించాను అందుకే వదలి వేస్తున్నాను. మొత్తానికి అబ్దుల్లాహ్ బిన్ ఉబై రజిచివరి క్షణాలను గూర్చి సీరత్ ఇబ్నే హష్షామ్‌లో ఈ విధముగా గలదు. ఆ తరువాత అబ్దుల్లాహ్ బిన్ ఉబై రజి ఏదేని విషయంను గూర్చి మాట్లాడినా వారి తెగవారే వారిని తిట్టేవారు. అతని ఈ దుస్థితి గురించి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియగానే హుజూర్ (స) హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజితో ఇలా అన్నారు: ఓ ఉమర్! ఏ రోజైతే నీవు అతనిని హతమార్చుటకు అనుమతిని కోరినావో, అతనిని హతమార్చాలని చూశావో, ఒకవేళ నేను నీకు అప్పుడు అనుమతి ఇచ్చి ఉన్నచో, నీవు అతనిని హత్య చేసినచో ప్రజలు చాలా కోపతాపాలకు గురయ్యేవారు. కాని నాడు ఇలా కొపతాపాలకు గురయ్యే ప్రజలకు ఒకవేళ నేడు నేను హతమార్చమని ఆదేశించినచో వారు తప్పకుండా హతమార్చెదరు అని తెలిపారు. అతని సన్నిహితులే అతనిని హత్యచేయుదురు. సహనం పాటించడం వలన పరిస్థితులు మనకు అనుకూలముగా అతనికి వ్యతిరేకముగా ఎలా మారాయో చూడుము. కావున నేడు వారు అతనిని హత్యచేయుటకు కూడ వెనుకాడరు. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. దేవుని ప్రమాణం! నిశ్చయముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వాక్కు శుభప్రదమైనది. నా వాక్కు కంటే ఎంతో గొప్పది.

(సీరత్ ఇబ్నే హష్షామ్, పుట 672, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 2001).

కపట విశ్వాసుల నాయకుడు అబ్దుల్లాహ్ బిన్ ఉబై జనాజ నమాజ్‌ను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చదివించుటకు ముందుకు రాగా, హజ్రత్ ఉమర్ రజి ఓ రసూలుల్లాహ్! అల్లాహ్ తాలా ఇలాంటి కపట విశ్వాసుల జనాజ నమాజ్ చదవకూడదని మీకు తెలిపినాడు కదా! అని గుర్తు చేశారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తాలా నాకు వారి కోసం అస్తాఘ్‌ఫార్‌లు చేయుటకు గాని, చేయకుండుటకు గాని హక్కు నిచ్చాడు అని తెలిపారు. ఆపై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని జనాజ నమాజ్ చదువించారు. ఆ తరువాత ఇలాంటి కపట విశ్వాసుల జనాజ నమాజ్‌ను చదివించకూడదని అల్లాహ్ తాలా ఖచ్చితముగా తెల్పినప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అట్టి కపట విశ్వాసుల జనాజ నమాజ్‌ను చదివించడం మానుకున్నారు. ( అల్ ఇస్తియాబ్ ఫి మాఅరుఫతుస్సహాబ,

సంపుటి 3, పుట 941, అబ్దుల్ బిన్ అబ్దుల్ అన్సారీ, దారుల్ జీల్ బెహ్రూత్)

అబూ సల్మా హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజితో ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి ఖందఖ్ యుద్ధం రోజునా సూర్యాస్తమయం తరువాత వచ్చారు. ఆపై అవిశ్వాసులైన ఖురైష్ల గురించి చెడుగా మాట్లాడసాగారు. ఆపై ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్! నేను అసర్ నమాజ్ చేసుకోలేకపోయాను. ఇప్పుడు సూర్యుడు అస్తమించుచున్నాడు కదా!. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూడ దేవుని ప్రమాణం! నేను కూడ నమాజ్ చదవలేదు అని అన్నారు. అప్పుడు మేము ఇరువురు అక్కడి నుండి లేచి మదీనా లోయలలో ఒక లోయ అయిన బతాన్ వైపు వెళ్ళాము. అక్కడ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ కొరకు వజూ చేసుకున్నారు. కావున మేము కూడ వజూ చేసుకున్నాము. అలా సూర్యాస్తమయం అయిన తరువాత అసర్ నమాజ్ చదువుకున్నాము. ఆ తరువాత హుజూర్ (స) మఘ్రిబ్ నమాజ్ చదివించారు. ఇది బుఖారికి చెందిన కథనము. (సహి బుఖారి, కితాబుల్ మవాఖితు స్వలాతు బాబ్ మన్ సల్ల బిన్నాసి జమాఅతు బఅద జహాబల్ వఖ్తు హదీస్ 596)( ముఅజముల్ బల్దాన్ సంపుటి 1, పుట 529, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)

ఖందఖ్ యుద్ధం రోజున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు అనుచరులు ఎన్ని నమాజ్లను చదవలేదు అనే విషయంపై చర్చలు కూడ జరుగుతుంటాయి. ఈ విషయంలో అనేక రకాల కథనాలు మనకు లభిస్తుంటాయి. ఒక కథనములో ఈ విధముగా గలదు: హజ్రత్ జాబిర్ ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ ఉమర్ రజి ఖందఖ్ యుద్ధం రోజున అవిశ్వాసులను దూషించారు. ఆపై ఇలా అన్నారు. ఈ రోజు నేను అసర్ నమాజ్ చేసుకోలేపోయాను. ఇప్పుడు చూస్తే సూర్యాస్తమయం అవుతుంది. ఆపై మేము బతాన్ వైపు వెళ్ళాము. అక్కడ వారు సూర్యాస్తమయం తరువాత ముందుగా అసర్ నమాజ్ చదివి, ఆ తరువాత మఘ్రిబ్ నమాజ్ చదివారు. ఇది కూడ బుఖారికి చెందిన కథనమే. మొదటి కథనములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ తోడుగా ఉన్నారని గలదు. (సహి బుఖారి కితాబుల్ మవాఖితు స్వలాతు బాబ్ ఖజాఅ స్వలాతుల్ ఊలా ఫల్ ఉలా హదీస్ 598).

మరొక కథనములో హజ్రత్ అలీ రజి ఇలా ఉల్లేఖించారు: ఖందఖ్ యుద్ధం రోజున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. అల్లాహ్ తాలా ఆ అవిశ్వాసులకు, వారి గృహాలను, వారి సమాధులను నరకంతో నింపుగాకా!. వారు మాకు ఏ మాత్రం అవకాశం ఇవ్వలేదు. ఫలితముగా స్వలాతుల్ ఉస్తా అనగా మధ్య నమాజ్ను మేము చదవలేక పోయాము. ఇప్పుడు సూర్యాస్తమయం కూడ అవుచున్నది. (సహి బుఖారి, కితాబుల్ ముఘాజి, బాబ్ ఘజ్వా ఖందఖ్, వహిల్ అహ్జాబ్, హదీస్ 4111) ఇది కూడ బుఖారికి చెందిన కథనము.

మరల అబూఉబైదహ్ బిన్ అబ్దుల్లాహ్ తన తండ్రితో ఇలా ఉల్లేఖించారు. ఖందఖ్ యుద్ధం రోజున అన్యారాధుల నిరంతర తీవ్రమైన దాడుల వలన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నాలుగు నమాజ్లను చదవలేకపోయారు. చివరికి రాత్రివేళ కూడ కొంత గడిచిపోయినది. మరల కథకుడు ఇలా తెలిపారు. హుజూర్ (స) హజ్రత్ బిలాల్ రజికు అనుమతినివ్వగా వారు అజాన్ను ఇచ్చారు. ఆ తరువాత మరల అఖామత్కు అనుమతి నిచ్చారు. అప్పుడు హుజూర్ (స) జొహర్ నమాజ్ చదువించారు, ఆ తరువాత మరల అఖామత్ పలుకగా అసర్ నమాజ్ చదువించారు. ఆ తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరల అఖామత్కు అనుమతి ఇచ్చి, మఘ్రిబ్ నమాజ్ చదివించారు. మరల హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అఖామత్కు అనుమతినిచ్చి ఇషా నమాజ్ చదువించారు. ఇది మస్నద్ అహ్మద్ బిన్ హంబల్కు చెందిన కథనము. (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 2, పుట 6-7, ముసన్నిద్ అబ్దుల్లాహ్ బిన్ మస్వూద్, హదీస్ 3555, ఆలిముల్ కుతుబ్, బెహ్రూత్ 1998).

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఈ కథనాలన్నింటిని బలహీన కథనాలుగా పేర్కొని, ఏ కథనములోనైతే అసర్ సమయం ముగిసిపోతున్న చివరి క్షణంలో అసర్ నమాజ్ చదివినట్లు ఉన్నదో ఆ కథనాన్నే సరైనదిగా నిర్ధారించారు. ఈ క్రమంలోనే ఖందఖ్ యుద్ధం రోజున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నాలుగు నమాజ్లను కలిపి చదివారని ఫాద్రి ఫతహ్ మసీహ్ చేసిన ఆరోపణలకు సమాధానమును ఇస్తూ హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: ఖందఖ్ (గుంతలు) త్రవ్వుచున్న సమయంలో నాలుగు నమాజ్లను కలిపి చదివారు అనే మీ ఆలోచన షైతాన్ ఆలోచన. ముందుగా మీరే ఖజా అనే పదాన్ని ఉచ్చరించారు. ఓ మూర్ఖులారా! ఖజా అనే పదానికి అర్థం నమాజ్ను చదవడమే గాని వదిలి వేయడం కాదు. నమాజ్ను వదిలి వేయడం ఖజా అనబడదు. ఒకవేళ ఎవరైన నమాజ్ను చదవకుండ వదిలి వేసినచో దానిని చచ్చిన ఫౌత్ షుదహ్ నమాజ్ అంటారు. అనగా నమాజ్ చనిపోయింది అని అర్థం. అందుకే మేము 5000ల రూపాయల నగదు బహుమతిని ప్రకటించాము. ఖజా పదానికి సరైన అర్థం తెలియని మూర్ఖులు కూడ ఇస్లాంపై ఆరోపణలు చేస్తున్నారు. ఏ వ్యక్తి అయితే పదాలనే సరిగా వాడలేక పోవుచున్నాడో అతడు అతి సూక్ష్మ విషయాలపై ఆరోపణలు చేయుటకు ఎప్పుడు సామర్థ్యాన్ని కల్గియుండును?. ఇక అసలు విషయానికి వచ్చినచో ఖందఖ్ (గుంతలు) త్రవ్వుచున్నప్పుడు నాలుగు నమాజ్లు కలపి చదివారు అని ఆరోపణలు చేస్తున్నారు. ఈ తెలివి తక్కువ ఆలోచనకు సమాధానమేమనగా, ధర్మములో ఎలాంటి ఒత్తిడి లేదని అల్లాహ్ తాలాయే తెల్పుచున్నాడు. అనగా మానవుడు నాశనమైపోవునంతగా కఠిన ఆచరములు ఏమియు లేవు. అందుకే అతడు అత్యవసర సమయంలో, ఆపదల సమయంలో నమాజ్లను కలిపి చదువుటకు లేదా ఆ సమయం తరువాత చదువుటకు అనుమతినిచ్చాడు. కాని ఇక్కడ మాత్రం నాలుగు నమాజ్లను కలిపి చదివినట్లుగా ఏ ఒక్క విశ్వసనీయమైన కథనములో పేర్కొనబడలేదు. పైగా సహి బుఖారి విశ్లేషణగా చెప్పుకునే ఫతహుల్ బారిలో ఈ విధముగా లిఖించబడి యున్నది. ఒక నమాజ్ మాత్రమే అనగా అసర్ నమాజ్ దాని చివరి సమయంలో చదవబడినట్లు గలదు. ఒకవేళ ఇప్పుడు మీరు నా ముందు ఉన్నట్లైయితే నేను నిన్ను ముందు కూర్చొబెట్టుకొని నాలుగు నమాజ్లు చనిపోయాయా? అని అడిదేవారము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ పదాలను ఆరోపణలు చేయువారిని ఉద్దేశించి అంటున్నారు. ధర్మశాస్త్రము ప్రకారం నాలుగు నమాజ్లు కలిపి చదవవచ్చును. అనగా జొహర్ , అసర్లు మరియు మఘ్రిబ్, ఇషాలు. కాని జొహర్, అసర్, మఘ్రిబ్, ఇషా నాలుగు నమాజ్లు కలిపి చదివారు అని తెలిపే కథనము బలహీనమైన కథనము. ఇతర ధర్మబద్ధమైన కథనాలు ఆ కథనాన్ని ఖండిస్తున్నాయి. కేవలం అసర్ నమాజ్ను మాత్రమే దాని చివరి సమయంలో సల్పినారు అనునదే వాస్తవం. (నూరుల్ ఖుర్ఆన్, సంఖ్య 2, రుహాని ఖజాయిన్ సంపుటి 9, పుట 389-390)

హుదేబియా ఒప్పందం విషయంలో హజ్రత్ ఉమర్ రజి వ్యవహరించిన విధానమును గూర్చి ఈ విధముగా లిఖించబడింది. అదే మనగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజిను మక్కాకు పంపించి, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆగమన ఉద్దేశమును గూర్చి ఖురైష్ నాయకులకు తెలియజేయడం కోసం పిలిపించారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఓ రసూలుల్లాహ్! ఖురైష్లు నా ప్రాణలకు హాని కల్గిస్తారని నేను భయపడుచున్నాను. ఎందుకనగా నేను ఖురైష్లను ఎంతగా వ్యతిరేకిస్తున్నానో వారికి కూడ తెలుసు. నేను వారితో చాలా కఠినముగా వ్యవహరించాను. పైగా మక్కాలో నన్ను కాపాడడానికి నా తెగవారు అనగా బనూ అద్ది బిన్ కఅబ్కు చెందినవారు ఎవరు కూడ మక్కాలో లేరు. అలా వారు కొంత భయాన్ని వ్యక్తపరిచారు. మరొక కథనములో ఈ విధముగా గలదు. ఆ సందర్భములో హజ్రత్ ఉమర్ రజి ఓ రసూలుల్లాహ్! ఒకవేళ మీరు ఇష్టపడినచో నేను వెళ్ళుటకు సిద్ధముగా ఉన్నాను అని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో విన్నవించుకున్నట్లు, అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎలాంటి సమాధానం ఇవ్వలేదని గలదు. హజ్రత్ ఉమర్ రజి మరల ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ ఖురైష్ల దృష్టిలో చాలా గౌరవనీయులైన ఒక వ్యక్తిని గూర్చి మీకు తెలియజేయుదునా?. అనగా హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజి. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి

వసల్లం హజ్రత్ ఉస్మాన్ రజిను పిలిపించి, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధం చేయడం కోసం రాలేదు, కేవలం ఖానా కాబా పవిత్రను గౌరవించడం కోసం, కాబాను సందర్శించుకొని ప్రదక్షణలు చేయడం కోసం వచ్చామనే సందేశాన్ని అబూసుఫ్యాన్ మరియు ఇతర నాయకులకు తెలియజేయడం కోసం వారిని మక్కాకు పంపించారు. (సీరత్ ఇబ్నే హిష్షామ్, పుట 685, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2001)(సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 5, పుట 46, ఫి ఘజ్వతుల్ హుదైబియ్యత్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993)

ఈ అంశంను గూర్చిన పూర్తి వివరణ హజ్రత్ ఉస్మాన్ రజి ప్రస్తావనలో తెలియ జేయడం జరిగింది. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఇలా వ్రాసారు: హుదేబియా ఒప్పందమును గూర్చి నిబంధనలు వ్రాసుకుంటున్నారు. ఆ సమయంలో మక్కాకు చెందిన ఖురైష్ల రాయబారి సుహైల్ బిన్ ఉమర్ కుమారుడు అబూ జందల్ భేడీలు మరియు గొలుసులతో బంధించబడిన స్థితిలో అక్కడికి చేరుకున్నారు. ఆ నవయువకుడు ఇస్లాంను స్వీకరించినందున మక్కావారు అతనిని బంధించారు. చాలా ఘోరమైన శిక్షలకు గురి చేశారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాకు చాలా దగ్గరిలోనే ఉన్నారనే విషయాన్ని తెలుసుకొని, ఏదో విధముగా మక్కా వారి చెరలోనుండి తప్పించుకొని ఆ బంధించబడిన గొలుసులతోనే, క్రింద పడుతూ, లేస్తూ హుదేబియా ప్రాంతానికి చేరుకున్నాడు. అక్కడికి అనుకోకుండా ఏ సమయంలో చేరుకున్నాడనగా, అతడి తండ్రే ఆ సమయంలో "మక్కాకు చెందిన వారిలో ఎవరైన ఇస్లాంను స్వీకరించి ముసల్మానుల వద్దకు వచ్చినా కూడ వారిని తిరిగి మక్కాకు పంపించాలి" అనే నిబంధనను వ్రాస్తున్నాడు. అబూ జందల్ క్రిందపడుతూ, మీదపడుతూ మొత్తానికి తాను ముసల్మానుల ముందుకు వచ్చి చేరాడు. ఆపై తీవ్రమైన బాధతో ఓ ముసల్మానులారా! నేను ఇస్లాంను స్వీకరించినందుకే నన్ను ఇంతగా చిత్రహింసలకు గురి చేస్తున్నారు. దేవుని కొరకు నన్ను కాపాడండి అని విన్నవించుకున్నాడు. ముసల్మానులు ఆ దృశ్యాన్ని చూసి తల్లడిల్లిపోయారు. కాని సుహైల్ మాత్రం మొండిగా వ్యవహరించాడు. ఆపై ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఈ ఒప్పందం మేరకు నేను మిమ్ములను అబూ జందల్ను నాకు అప్పగించండి అని ఒకే ఒక కోరిక కోరుచున్నాను అని అడిగాడు. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మన ఒప్పందం ఒక పూర్తిగా వ్రాసుకోలేదు కదా!, ఇప్పుడే చర్చించు కుంటున్నాము, ఇంకా తుది దశకు చేరలేదు కదా! అని అన్నారు. అందుకు సుహైల్ ఒకవేళ మీరు అబూ జందల్ను తిరిగి పంపనిచో ఈ ఒప్పందాన్నే రద్దు చేసుకోవలసి ఉంటుందని అన్నాడు. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయాన్ని ఇంతటితో ముగించడం కోసం మీరు అబూజదంల్ను మాకు ఉపకారం క్రింద ఇవ్వండి అని అడిగారు. కాని సుహైల్ మాత్రం అలా ఎన్నడు జరుగదు అని పట్టుబట్టాడు. అందుకు మరల హుజూర్ (స) సుహైల్ నీ మొండితనం మంచిది కాదు, నా మాట వినుము అని నచ్చజెప్పారు. అయినా కూడ సుహైల్ ఈ విషయంలోనేను ఎవరి మాట వినను అని అన్నాడు. ఆ సందర్భములో అబూ జందర్ మరల ఓ ముసల్మానులారా! మీ ముసల్మాను సోదరుడు ఒకరు , ఇంతటి చిత్రహింసలు భరిస్తూ ఉన్నా కూడ అతడిని మీరు తిరిగి మక్కా వారికే అప్పగిస్తారా? అని అడిగారు. ఆశ్చర్యకరమైన విషయమేమనగా, రెండవ సారి అబూ జందల్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో విన్నవించుకోలేదు. కేవలం ముసల్మానులతోనే విన్నవించుకున్నాడు. అందుకు బహుశా కారణం, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనస్సులో ఎంత బాధ ఉన్నప్పటికి హుజూర్ (స) ఈ ఒప్పందాన్ని విరమించుకోవడానికి సిద్ధంగా ఉండరు అనే విషయం కూడ అతడు అర్థం చేసుకున్నాడు. అందుకే బహుశా అతడు ముసల్మానులతో విన్నవించుకున్నాడు. ఫలితముగా వారు ఉద్రేకానికి లోనై ఇప్పుడే నిబంధనలు వ్రాసుకుంటున్నారు కదా! అని తనకు విముక్తి కల్గించే ఏదైన మార్గాన్ని కనుగొంటారని నమ్మకాన్ని పెంచుకున్నాడు. కాని ముసల్మానులు ఎంతటి ఉద్రేకానికి లోనైన కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అభీష్టమునకు వ్యతిరేకముగా ఒక్క అడుగు కూడ ముందుకు వేయలేరు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కొంత సేపు మౌనంగా ఉండి అబూ జందల్తో బాధతప్త మనస్సుతో ఇలా అన్నారు: ఓ అబూ జందల్ ! సహనాన్ని వహించుము. దేవుని వైపు మ్రొగ్గుచూపుము. దేవుడే స్వయముగా నీ కోసం నీలాంటి బలహీన ఇతర ముసల్మానుల కోసం ఏదో ఒక మార్గాన్ని చూపుతాడు. కాని ఇప్పుడు మేము ఏమి చేయలేని పరిస్థితులలో ఉన్నాము. ఎందుకనగా మక్కావారితో ఒప్పందం కుదిరిపోయింది. కావున మేము ఆ ఒప్పందానికి వ్యతిరేకముగా ఎలాంటి అడుగు వేయలేము.

ముసల్మానులు ఆ దృశ్యాన్ని చూస్తున్నారు. ధార్మిక పౌరుషం వలన వారి కళ్ళు రక్తంతో నిండిపోయాయి. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు తమ కోపాన్ని అణుచుకొని మౌనంగానే కూర్చుండిపోయారు. కాని హజ్రత్ ఉమర్ రజి ఆ ఆవేశాన్ని తట్టుకోలేకపోయారు. వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని వణుకుతూ, తడబడుచూ హుజూర్ (స)! మీరు దేవుని సత్య ప్రవక్త కాదా? అని అడిగారు. అందుకు హుజూర్ (స) నేను దేవుని సత్య ప్రవక్తనే అని సమాధానం ఇచ్చారు. మరల ఉమర్ రజి మనం న్యాయంపై, శత్రువులు అన్యాయంపై లేరా? అని అడుగగా, అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అవును నీవు చెప్పినది నిజమే అని సమాధానం ఇచ్చారు. మరల ఉమర్ రజి అలా అయినచో మనం ఈ సత్య ధర్మం ముందు ఆ అవమానాన్ని ఎందుకు భరించాలి? అని అడిగారు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉమర్ రజి పరిస్థితిని అర్థం చేసుకొని సంక్షిప్తముగా " ఓ ఉమర్! నేను దేవుని ప్రవక్తను. దేవుని ఉద్దేశమును నేను అర్థం చేసుకోగలను. నేను అందుకు విరుద్ధముగా నడుచుకోలేను. అతడే నాకు సహాయకుడు. అనగా అల్లాహ్ తాలాయే నాకు సహాయకుడు" అని తెలియజేశారు. కాని హజ్రత్ ఉమర్ రజి మనస్థత్వం అక్కడి పరిస్థితులను తట్టుకోలేక ఇంకా కొంచం గట్టిగా మాట్లాడుతూ "మనం బైతుల్లాహ్ ప్రదక్షణలు చేస్తాము అని మీరు సల్లల్లాహు అలైహి వసల్లం మాతో అనలేదా? " అని మరల అడిగారు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం "అవును, నేను మీకు చెప్పిన మాట వాస్తవమే, కాని ఈ సంవత్సరమే ప్రదక్షణలు చేస్తామని నేను మీకు చెప్పానా?" అని అడిగారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి అలా చెప్పలేదని సమాధానం ఇచ్చారు. అప్పుడు హుజూర్ (స) అలా అయినచో సంయమనం పాటించుము. మీరు తప్పకుండా మక్కాలో ప్రవేశిస్తారు, ఖానా కాబా చుట్టు కూడ ఇన్షాఅల్లాహ్ ప్రదక్షణలు చేస్తారు అని నచ్చజెప్పారు. కాని హజ్రత్ ఉమర్ రజిలో ఉన్నటు వంటి ఆవేశం వలన ఆ సమాధానం సంతృప్తిని కల్గించకపోయినా కూడ ఆం హజ్రత్ సల్లల్లాహ్ అలైహి వసల్లంకు ఉన్నటు వంటి ఒక ప్రత్యేకమైన ప్రభావం వలన హజ్రత్ ఉమర్ రజి అక్కడి నుండి లేచి హజ్రత్ అబూబకర్ రజి మరియు ఇతర మిత్రుల ముందు ఆవేశపూరిత మాటలు మాట్లాడినారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి కూడ పై విధముగానే సమాధానం ఇచ్చారు. ఆపై హజ్రత్ అబూబకర్ రజి వారికి ఈ విధముగా నచ్చజెప్పారు: చూడు ఉమర్!. నిన్ను నీవు అదుపు చేసుకో, దేవుని ప్రవక్తతో నీవు కలిపిన చేయిని బలహీనం కాకుండా గట్టిగా పట్టుకో, ఎందుకనగా దేవుని ప్రమాణం! ఎవరి చేతికి మనం మన చేతిని ఇచ్చామో వారు నిశ్చయముగా సత్యవంతులు. హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు: నేను ఆవేశంలో ఆ సమయంలో అనేక మాటలు అన్నాను. కాని తరువాత నా మాటలకు నేను చాలా సిగ్గుపడ్డాను. ఆ తరువాత నేను ప్రాయశ్చిత్తం చేసుకోవడం కోసం, ఆ బలహీన ప్రభావ గుర్తులను చెరిపివేసుకోవడం కోసం అనేక ఇతర పుణ్యకార్యములను ఆచరించాను. అనగా దాన ధర్మాలు చేశాను, నఫిలీ ఉపవాసాలు పాటించాను, నఫిలీ నమాజ్లు చదివాను. బానిసలకు స్వతంత్రాన్ని కల్పించాను. ఏదో విధముగా నా మచ్చను చెరిపి వేసుకోవడానికి ప్రయత్నించాను. (సీరత్ ఖాతమున్నబియ్యీన్ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం. ఏ పుట 766-768).

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్(రాబెహ్ ఖలీఫా కంటే ముందు జల్సా సాలానలో ఒక ఉపన్యాసం చేశారు. అందులో నుండి కొంత భాగాన్ని మీ ముందు ప్రస్తావించెదను. వారు ఇలా తెలిపారు: హజ్రత్ ఉమర్ రజి యదలో మసలుతున్న బాధ, కోపం ప్రశ్నల రూపంలో బయట పడినట్లుగానే ఇతర

అనుచరుల హృదయాలలో కూడ అలాంటి స్థితియే నెలకొని యున్నది. ఏ అవేధనను హ॥జ్రత్ ఉమర్ రజి బయటికి వెల్లడించారో ఆ ఆవేధన కేవలం ఒక్క ఉమర్ రజిదే గాకుండా ఇతర వందల సంఖ్యలో ఉన్న అనుచరులది కూడ అని నిస్సందేహముగా చెప్పవచ్చును. కాని హ॥జ్రత్ ఉమర్ రజి మాత్రం ధైర్యంతో ఆ ఆవేధనను బయటికి వెల్లడించారు. కాని తరువాత హ॥జ్రత్ ఉమర్ రజి జీవితాంతం అట్టి చర్యకు బాధపడుతూనే ఉండిపోయారు. ఇందుకోసం అనేక ఉపవాసాలు పాటించారు, చాలా అధికముగా నఫిలీ నమాజ్‌లు చదివారు, దానధర్మాలు కూడ చాలా అధికముగా చేశారు. అస్తగ్‌ఫార్‌లను చదువుచూ సజ్దా ప్రాంతాన్ని కన్నీరుతో తడిపి వేసేవారు. అయినా కూడ వారి ప్రాయశ్చిత్తపు దాహం వారికి తీరలేదు. హుదైబియహ్ ఆందోళన తాత్కాలికమైనది. ఆకాశము నుండి అవతరించిన కరుణ దానిని త్వరలోనే శాంతియుతముగా మార్చెను. కాని ఈ అసహనపు ప్రశ్నలు ఉమర్ రజి హృదయములో ఒక శాశ్వత ఆందోళన కలిగించాయి. అది ఎన్నడు వారిని వదల లేదు. నేను హ॥జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆ ప్రశ్న అడగకుండ ఉంటే ఎంత బాగుండేదో అని ఎల్లప్పుడు నిరాశతో అనేవారు. మరణశయ్యపై చివరి శ్వాసలు తీసుకుంటున్నప్పుడు హ॥జ్రత్ ఉమర్ రజి ఇట్లన్నారు. నేను ఎల్లప్పుడు ఇట్లు ఆలోచిస్తు వుంటాను. అనగా వారు లా లీ వలా అలయ్య అనగా ఓ అల్లాహ్! నేను నీతో నా పుణ్యములకు ప్రతిఫలము అగడం లేదు. నువ్వు నా తప్పులను క్షమించు. నువ్వు తప్పులను అందరికంటే ఎక్కువ క్షమించువాడవు. హుదైబియహ్ మైదానములో వారితో జరిగిన పొరపాటు వారికి ఆందోళన కలిగిస్తుండెను. శాంతి ఒప్పందము వ్రాయబడుతున్నప్పుడు అనుచరుల ఆందోళన, నిరాశను చూచినప్పుడు హ॥జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం హృదయ పరిస్థితి రహస్యము వారి సల్లల్లాహు అలైహి వసల్లం ఆకాశ యజమాని, అమితంగా ప్రేమించే అత్యంత గొప్ప మిత్రునికి (అనగా అల్లాహ్‌కు) తప్ప మరెవరికి తెలియదు. కాని ఉమర్ రజికు సమాధానంగా వారి పవిత్ర నోటి నుండి వెలువడిన జవాబులోని మూడు వాక్యములలో గ్రహించేవారి కొరకు వారు గొప్ప సందేశమందించారు. (ఖుత్బాతే తాహిర్ (తఖారీర్ జల్సా సాలాన ఖబల్ అజ్ ఖిలాఫత్) పుట 428).

హుదైబియహ్ శాంతి ఒప్పందము సందర్భమున ముస్లిములు – ఖురైషీల మధ్య జరిగిన ఒప్పందముపై హ॥జ్రత్ ఉమర్ రజి కూడ సంతకములు వున్నాయి. దీని గురించి హ॥జ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి. ఈ ఒప్పందపు రెండు ప్రతులు సిద్ధము చేయబడెను. సాక్షులుగా ఇరు వైపుల చాలా మంది గౌరవనీయులు సంతకములు చేశారు. ముస్లిముల తరపున సంతకము చేయువారిలో హ॥జ్రత్ అబూబకర్ రజి, హ॥జ్రత్ ఉమర్ రజి, హ॥జ్రత్ ఉస్మాన్ రజి, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి, సాద్ బిన్ అబీ వఖ్ఖాస్ రజి, అబూఉబైదహ్ రజి ఉన్నారు. ఒప్పందము పూర్తి అయిన తర్వాత సుహైల్ బిన్ అమర్ ఒప్పందపు ఒక ప్రతి తీసుకొని మక్కాకు వెళ్ళిపోయెను. రెండవ ప్రతి హ॥జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద వుండెను.

(సీరత్ ఖాతమున్నబియ్యాన్ హ॥జ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పుట 769)

సీరత్ ఖాతమున్నబియ్యాన్ పుస్తకములో హుదైబియహ్ శాంతి ఒప్పందము నుండి తిరిగి వస్తున్న విషయము ఇట్లు వ్రాయబడెను. బలిదానములు మొదలగు విషయములను ముగించుకొన్న తర్వాత మదీనాకు తిరిగి వెళ్లాలని హ॥జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించారు. వారు హుదైబియహ్‌కు వెళ్ళి అప్పటికి దాదాపు 20 రోజులు గడిచెను. తిరుగు ప్రయాణములో వారు అస్ఫాన్ సమీపములో గల కురావుల్ ఘమీమ్ ప్రాంతమునకు చేరుకొనిరి. అస్ఫాన్ మక్కా నుండి 103 కిలో మీటర్ల దూరములో వున్నది. కురావుల్ ఘమీమ్ ప్రాంతము అస్ఫాన్ నుండి 8 మైళ్ల దూరాన వున్నది. అది రాత్రి పూట అయినను వారు సల్లం ప్రకటన చేయించి అనుచరులను సమావేశపరిచారు. అప్పుడు వారింకా ఇట్లు తెలిపిరి. నేటి రాత్రి నాపై ఒక అధ్యాయము అవతరించినది. అది ప్రపంచ వస్తువులలో అన్నిటికంటే ఎక్కువ నాకు ఇష్టమైనది. అదిట్లు గలదు. అనగా ఫత్‌హ్ అధ్యాయము.

إِنَّا فَتَحْنَا لَكَ فَتْحًا مُّبِينًا لِّيَغْفِرَ لَكَ اللَّهُ مَا تَقَدَّمَ مِن ذَنبِكَ وَمَا تَأَخَّرَ وَيُتِمَّ نِعْمَتَهُ عَلَيْكَ وَيَهْدِيَكَ صِرَاطًا مُّسْتَقِيمًا وَيَنصُرَكَ اللَّهُ نَصْرًا عَزِيزًا

ఇవి ఫత్‌హ్ అధ్యాయములోని 2,4వ సూక్తులు. ఇది ఇలాగే కొనసాగుతుంది. చివరి 28వ సూక్తి ఇట్లు గలదు.

అనగా మేము మీకు ఒక స్పష్టమైన విజయమును ప్రసాదించితిమి. దీని ఫలితముగా నీ గురించి చేయ బడిన, ముందు గడిచిన ఆ పాపములను కూడ అల్లాహ్ కప్పి వేయును. ఇంత వరకు జరగని (కాని ముందు జరిగే ఆస్కారము గలదు) వాటిని కూడ కప్పి వేయును. నీపై తమ అనుగ్రహమును పూర్తి చేయును. నీకు సత్పథము చూపును. అల్లాహ్ నీకు శక్తివంతముగా సహాయ పడును. అల్లాహ్ తమ ప్రవక్తకు ఆ స్వప్న దృశ్య విషయమును నిజము చేసి చూపెను. (అందులో ఈ విధముగా చూప బడి వుండెను). “మీరు అల్లాహ్ కోరినచో పవిత్ర మస్జిద్‌లో శాంతియుతముగా ప్రవేశింతురు. తమ తలవెంట్రుకలను పూర్తిగా తీసివేయుదురు లేదా వెంట్రుకలు చిన్నవిగా చేసుకొని వుందురు. ఎవరికి భయపడక వుందురు”. అనగా ఒక వేళ మీరు ఈ సంవత్సరం మక్కాలో ప్రవేశించినచో శాంతి యుతంగా ప్రవేశించక యుద్ధము, రక్త పాతముతో ప్రవేశించేవారు. కాని అల్లాహ్ తఆలా స్వప్నములో శాంతియుత ప్రవేశము చూపెను. కావున అల్లాహ్ తఆలా ఈ సంవత్సరం ఒప్పందము కుదిరినందున శాంతియుత వాతావరణమును కల్పించెను. కావున మీరు త్వరలోనే అల్లాహ్ తఆలా మీకు చూపించిన స్వప్నము ప్రకారము శాంతియుతంగా మస్జిదె హరామ్‌లో ప్రవేశింతురు. అనంతరం ఇలాగే జరిగెను.

ఈ సూక్తులను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులకు వినిపించినప్పుడు హుదైబియహ్ ఒప్పందము గురించి ఇంకా కొంత ఆందోళన కలిగివున్న అనుచరులు బాహ్యముగా మనము విఫలమై తిరిగి వెళ్తున్నను అల్లాహ్ తఆలా మనకు విజయ శుభాకాంక్షలు తెలుపుతున్నాడని ఆశ్చర్యానికి గురైరి. మనము అల్లాహ్ గృహము చుట్టు ప్రదక్షణలు చేయకుండానే తిరిగిపోతున్నాము, ఇది విజయమా? అని తొందరపాటు గల కొందరు అనుచరులు నోరు జారారు కూడ. హ॥జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఈ విషయము తెలియగా వారు చాలా అసంతృప్తిని వ్యక్తపరచారు. అప్పుడు ఒక సంక్షిప్త ఉపన్యాసములో ఎంతో ఉత్సాహముతో ఇట్లు సూచించారు. ఇది చాలా అవివేకమైన విమర్శ. ఎందుకనగా హుదైబియహ్ ఒప్పందము మన కొరకు ఒక గొప్ప విజయమే. మనకు వ్యతిరేకంగా యుద్ధమైదానములో దిగిన ఖురైషీలు స్వయంగా యుద్ధము చేయమని ఒప్పందము చేసుకున్నారు. వచ్చే సంవత్సరం మన కొరకు మక్కా ద్వారములు తెరుస్తామని ప్రకటించారు. మక్కా నివాసుల కుట్రలు, కుతంత్రాల నుండి సురక్షితులమై మనము శాంతియుత వాతారణంలో విజయముల సువాసన పొందుతు తిరిగి వెళ్తున్నాము. నిశ్చయముగా ఇదొక మహా గొప్ప విజయము. ఉహద్, అహ్‌జాబ్ యుద్ధములలో అవిశ్వాసులు ఏ విధంగా మీపై దాడులు చేయుటకు దూసుకొచ్చారో, ఈ లోకము విశాలమైనను మీ కొరకు స్థలము లేకుండా అయ్యెనో, మీ కండ్ల గుడ్లు బయటికి రాగా మీ కాలేయము నోటికి వచ్చెనో మీరు మరచిపోయారా! కాని నేడు అదే ఖురైషీలు మీతో శాంతి ఒప్పందము కుదుర్చుకున్నారు. అప్పుడు అనుచరులు ఇట్లు మనవి చేసుకున్నారు. ఓ దైవ ప్రవక్త! మేము అర్థము చేసుకున్నాము, మేము అర్థము చేసుకున్నాము, మీరు ఆలోచించినంతగా మేము గ్రహించలేక పోయాము. నిశ్చయముగా ఈ ఒప్పందము మన కొరకు ఒక అద్భుత విజయమని ఇప్పుడు మేము అర్థము చేసుకున్నాము.

హ॥జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ఉపన్యాసము చేయక ముందు హ॥జ్రత్ ఉమర్ రజి కూడ చాలా సందిగ్ధంలో ఉన్నారు. ఈ విషయమును వారు స్వయంగా ఇట్లు తెలిపిరి. హుదైబియహ్ నుండి తిరిగి వస్తుండగా రాత్రి పూట కూడ హ॥జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రయాణము చేస్తున్నారు. అప్పుడు నేను వారి వద్దకు వెళ్లాను. హ॥జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఉద్దేశించి నేను కొన్ని విషయములు మనవి చేయదలచితిని. కాని హుజూర్ (స) మౌనము దాల్చిరి. కాని రెండవ

సారి, మూడవ సారి కూడ చెప్పదలచితిని. అయినను హుజూర్ (స) మౌనము గానే వుండిపోయారు . హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా మౌనముగా వుండడం వలన నాకు చాలా దుఃఖము కలిగినది. కావున ఓ ఉమర్! నువ్వు మూడు సార్లు దైవ ప్రవక్తను సంబోధించినను వారు సల్లల్లాహు అలైహి వసల్లం మౌనము దాల్చిరి. కావున నువ్వు నాశనమైపోయావు అని నా మనసులో అనుకుంటూ ముస్లిముల బృందము నుండి నేను ముందుకు వెళ్లిపోయాను. ఇదేమిటని బాధ పడుతుంటిని. నా గురించి ఏదేని పవిత్ర ఖుర్ఆన్ సూక్తి అవతరించునని నాకు భయము కలిగెను. ఉమర్ బిన్ ఖత్తాబ్ రజిను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గుర్తు చేస్తున్నారని ఒక వ్యక్తి నా పేరు పలుకుతు నన్ను పిలిచెను. కావున నా గురించి తప్పక ఏదేని పవిత్ర ఖుర్ఆన్ సూక్తి అవతరించెనని నేను భావించితిని. కావున భయపడుతు నేను త్వర త్వరగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకుంటిని. సలాం చెప్పిన తర్వాత హుజూర్ (స) ప్రక్కకు చేరుకొంటిని. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నాకు ప్రపంచములోని అన్ని వస్తువుల కంటే ఎక్కువ ఇష్టమున్న అధ్యాయము ఇప్పుడు అవతరించినది. అనంతరం వారు ఫత్హ్ అధ్యాయ సూక్తులను పఠించిరి. హజ్రత్ ఉమర్ రజి ఇట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్త! ఈ ఒప్పందము నిజంగానే ఇస్లాం విజయమా? అందుకు హుజూర్ (స) అవును నిశ్చయముగా ఇది మన విజయమే అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి కు సంతృప్తి కలిగి మౌనము దాల్చారు. అనంతరం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు తిరిగి చేరుకున్నారు.

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) పుట 770-772) (ఫ్రాంగ్ సీరత్ పుట 200, 243)

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. హుదైబియహ్ ఒప్పందము సందర్భమున పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా అన్యారాధకులతో శాంతి ఒప్పందము చేసుకొనిరి. దీని వలన అనుచరులలో తీవ్ర ఆందోళన ఏర్పడినది. తుదకు హజ్రత్ ఉమర్ రజి లాంటి వ్యక్తి కూడ పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని ఇట్లనిరి. ఓ దైవ ప్రవక్త! మనము ప్రదక్షణలు చేస్తామని అల్లాహ్ తఆలా మీతో వాగ్దానము చేయలేదా, ఇస్లాం కొరకు విజయము నిర్ణయించబడలేదా?. అందుకు ఎందుకు కాదని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బదులిచ్చారు. అలాంటి సందర్భమున మనము శాంతి ఒప్పందము ఎందుకు చేసుకున్నామని హజ్రత్ ఉమర్ రజి అడిగారు. బదులుగా పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లన్నారు. మనము ప్రదక్షణలు చేస్తామని అల్లాహ్ తఆలా వాగ్దానము చేసెను. కాని ఇదే సంవత్సరం చేస్తామని చెప్ప లేదు కదా.

(ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 30, పుట 220)

ఈ ప్రస్తావన ఇంకా కొనసాగుతుంది. అనగా హజ్రత్ ఉమర్ ప్రస్తావన ఇక ముందు కూడ కొనసాగును. కొందరు మృతుల గురించి ప్రస్తావించి వారి జనాజ నమాజులు చదివిస్తాను. వీరిలో మొదటి ప్రస్తావన జూద్‌నవేసీ (సంక్షిప్త లేఖన) ఇంచార్జి అయిన గౌ॥ మలిక్ ముహమ్మద్ యూసుఫ్ సలీమ్ గారిది. 86 సం॥ల వయసులో వీరు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. వీరు తమ వంశములో ఒక్కరే అహ్మదీయులు. వీరు 1952వ సం॥లో అహ్మదియ్యత్ స్వీకరించిరి. వీరి పెద్ద సోదరుడు వీరికి రైల్వేలో ఉద్యోగము ఇప్పించిరి. అక్కడ వున్న చీఫ్ ఇంజనీర్‌గా మీర్ హమీదుల్లాహ్ గారు కూడ అహ్మదీయులే. అక్కడికి అల్ ఫజల్ వచ్చేది. మీర్ హమీదుల్లాహ్ గారు ప్రచారము చేసేవారు. అల్ ఫజల్ చదివి వీరు అహ్మదీయులైరి. తర్వాత వారి కటుటంబ సభ్యులకు తెలియగా వారు చాలా బెదిరించిరి. అహ్మదియ్యత్‌ను విడిచి పెట్టు లేనిచో నిన్ను హత్య చేసి చంపుతామని కూడ హెచ్చరించిరి. కావున వారు తమ ఇంటిని వదిలిపెట్టిరి. కాని అహ్మదియ్యత్‌ను వదిలి పెట్టలేదు. చివరికి ప్రమాదము చాలా వరకు పెరిగి పోయెను. కావున ఒక రాత్రి పూట వారి తల్లి వారిని తమ మిగతా కుమారులకు తెలియకుండా ప్రక్కకు తీసుకెళ్లి నువ్వు ఇక్కడి నుండి వెళ్లిపో, తిరిగి ఇక్కడికి ఎన్నడు రాకు, లేనిచో నీ ప్రాణానికి ముప్పు వాటిల్లునని చెప్పి పంపి వేసెను. కావున వారు పంజాబ్ విశ్వవిద్యాలయము లాహౌర్ నుండి ఇస్లామియాత్‌లో మాస్టర్ చేసిన తర్వాత 1958 సం॥లో జామిఅహ్ అహ్మదియ్యహ్‌లో ప్రవేశము పొందిరి. 1963 సం॥లో చదువు పూర్తి చేసుకొనిరి. అనంతరం మలిక్ సైఫుర్రహ్మాన్ గారు ముఫ్తి సిల్సిలహ్‌గా వుండిరి. ఇఫ్తా కార్యాలయములో వారు నియమించబడిరి. 1967వ సం॥లో మౌలానా ముహమ్మద్ యాకూబ్ తాహిర్ ఇంచార్జి జూద్‌నవేసీ గారు మృతి చెందినప్పుడు వారి తబాదలా సంక్షిప్త లేఖన విభాగములో అయినది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ వారిని తమ వద్ద సంక్షిప్త లేఖన విభాగములో నియమించుకున్నారు. 1985 సం॥ వరకు వారు సంక్షిప్త లేఖన విభాగమునకు ఇంచార్జిగా వుండిరి. సంక్షిప్త లేఖన కార్యాలయములో ఖలీఫతుల్ మసీహ్ ఖుత్బాలు, ప్రసంగాలు, కార్యక్రమాల నివేదిక, పర్యటనల నివేదికలు సిద్ధము చేయుట వంటి పనులు వారికి అప్పగించబడెను. 1978 సం॥లో కస్రె సలీబ్ కాన్ఫరెన్స్ లండన్‌లో జరిగినప్పుడు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ అందులో పాల్గొనిరి. అందులో హుజూర్ వెంట వీరు కూడ పాల్గొని నివేదిక సిద్ధము చేసిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబెతో కలిసి సవానిహ్ ఫజ్లె ఉమర్ రచించుటలో కూడ వారు చాలా సహాయమందించిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె వారి గురించి చాలా మంచిగా ప్రస్తావన చేసిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె 1983వ సం॥లో ఆస్ట్రేలియా, ఫిజి, సింగాపూర్ పర్యటించినప్పుడు మలిక్ యూసుఫ్ సలీమ్ గారు కూడ వారితో పర్యటించిరి. ఖుత్బాల తార్వత ఆడియో కాసెట్ల కాపీల తయారీలో కూడ వారు చాలా ఉత్తమ రీతిలో పని చేసిరి. చాలా జాగ్రత్తతో చేయవలసిన పని అయినందున స్వయంగా వారు ఫైసలాబాద్ చేరుకొని ఒకరి గృహములో ఈ ఆడియో క్యాసెట్లు తయారు చేసేవారు. అనంతరం తిరిగి తీసుకొచ్చేవారు. కొన్ని సంవత్సరములు వీరు మురబ్బి సిల్సిలహ్‌గా కూడ మైదానములో వుండిరి. తాహిర్ ఫౌండేషన్‌లో ఖుత్బాతె తాహిర్ సిద్ధము చేయుటలో కూడ పని చేయుటకు వీరికి అనుగ్రహము లభించెను. ప్రైవేట్ సెక్రెటరీ కార్యాలయములో శూరా కార్యక్రమములను వ్రాయుటకు అనుగ్రహము లభించినది. పదవి విరమణ తర్వాత కూడ రి-ఎంప్లోయి అయినారు. అనారోగ్యము వలన వారు 2013వ సం॥లో సెలవు తీసుకొనిరి. వీరు రెండు వివాహములు చేసుకున్నారు. మొదటి వివాహముతో వీరికి ఒక కుమార్తె జన్మించగా అనంతరం వారి భార్య మృతి చెందారు. కావున రెండవ వివాహము చేసుకున్నారు. తద్వారా ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు జన్మించారు. వీరి కుమార్తె ఖుద్సియహ్ మహ్మూద్ సర్దార్ ఇట్లు వ్రాసిరి. వారు అనగా మా తండ్రి గారు అల్లాహ్ తఆలాతో సంబంధము ఏర్పరచుకొనిరి. మాకు కూడ ఈ విషయములో చాలా గట్టిగా చెప్పేవారు. క్రమం తప్పకుండా మాచే నమాజులు చదివించేవారు. ఆలస్యంగా నమాజ్ చదివినచో కోపగించుకునేవారు. తహజ్జుద్‌లో చాలా రోధించేవారు. పవిత్ర ఖుర్ఆన్‌లోని ఒక భాగము ప్రతి రోజు చదివేవారు. అనారోగ్యముతో వున్నప్పుడు కూడ నమాజ్ సమయము అయినదా లేదా అని అడిగేవారు. వారికి నమాజ్ గురించి చాలా వ్యాకులత వుండెను.




**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

ఖిలాఫత్‌తో ప్రేమ, విధేయతను మాకు నూరి పోసిరి. ఖిలాఫత్‌తో అమితాభిమానము కలిగి వుండిరి. ఖిలాఫత్ విధేయతలోనే సర్వ శుభములు గలవని అనేవారు. అహ్మదియ్యత్ కొరకు చాలా ఆపదలను ఎదుర్కొన్నారు. అసిస్టెంట్ ప్రైవేట్ సెక్రటరీ అయిన రషీద్ తయ్యబ్ గారిట్లు వ్రాసిరి. మూడవ ఖలీఫా గారి హయాంలో మలిక్ సలీమ్ గారు జూద్ నవేసీ విభాగములో చేరిరి. ఈ విభాగములో సుదీర్ఘ కాలము వరకు సేవలందించు అనుగ్రహము లభించినది. ఉపన్యాసములను వ్రాసేవారు. జమాఅత్ పత్రిక అల్ ఫజల్ కొరకు నివేదికలు సిద్ధము చేసేవారు. చాలా బాధ్యతగా, ఉత్తమ పద్ధతిలో పని చేసేవారు. వారి సాహిత్య ప్రామాణికము కూడ చాలా గొప్పగా వుండెను. నేనింతకు ముందు చెప్పినట్లు ఖలీఫతుల్ మసీహిస్సాలిస్, ఖలీఫతుల్ మసీహిర్రాబెతో కలిసి విదేశీ బృందములలో ఆఫ్రీకా, యూరప్‌లో పాల్గొను అవకాశము వీరికి లభించినది. చాలా శ్రద్ధతో తమ పని చేసేవారు. ఒక్కొక్క అక్షరము చాలా గ్రహించి, ఆలోచించి జాగ్రత్తగా వ్రాసేవారు. అసలు భావముతో వ్యత్యాసము వుండకూడదని దుఆ చేసి వ్రాసేవారు. 2013వ సం॥లో అనారోగ్యము వలన వారు పదవి విరమణ పొందిన తర్వాత కూడ శూరా కర్యాక్రమాల నివేదిక తయారు చేయుటలో ఏదేని ఇబ్బంది ఎదురైనచో వారిని పిలిచినప్పుడు ప్రైవేట్ సెక్రెటరీ కార్యాలయమునకు తక్షణమే వచ్చేవారు. నేను దీనిని నా కొరకు సత్కారముగా భావిస్తానని ఎల్లప్పుడు తెలుపేవారు. నా దృష్టిలో కూడ వారి గురించి ఇదే భావము గలదు. అనగా ఒక శాంతియుత మనస్కులు. తమ పనిలో నిమగ్నమై వుండేవారు. వారు త్యాగస్ఫూర్తి హక్కును చెల్లించారు. పనులన్ని మౌనముగా చేసేవారు. ఏమియును అడిగేవారు కాదు. చాలా సాదాగా వుండేవారు. అల్లాహ్ తఆలా వారితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! వారి పుణ్యములను వారి సంతానము కూడ కొనసాగించుగాక!

రెండవ ప్రస్తావన గౌ॥ షుఐబ్ అహ్మద్ వాఖిఫె జిందగీ గారిది. వీరు కీ॥శే॥ బషీర్ అహ్మద్ కాలాఅఫ్గానాః దర్వేష్ ఖాదియాన్ గారి కుమారులు. 56 సం॥ల వయసులో వీరు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. 1987 సం॥లో వీరు జమాఅత్ ఉద్యోగములో చేరిరి. సదర్ అన్జుమన్ అహ్మదియ్య కార్యాలయములలో వివిధ శాఖలలో ఉద్యోగి, అఫ్సర్, నాజిర్‌గా సేవలందించారు. ఇంచార్జి ఉల్యా కార్యాలయము, అహ్మదియ్య జల్సా సాలానా, నాజిర్ బైతుల్ మాల్ ఖర్చ్, నాజిమ్ వఖ్ఫె జదీద్ మాల్, అఫ్సర్ జల్సా సాలానా, సదర్ ఖుద్దాముల్ అహ్మదియ్యాహ్ భారత్‌గా సేవలందించు అనుగ్రహము వీరికి లభించినది. వీరి సేవ కాలము 33 సం॥ల కంటే ఎక్కువ వున్నది. ప్రార్థన వైపు వీరికి చాలా శ్రద్ధ వుండెను. క్రమం తప్పకుండా నమాజులు సలుపేవారు, తహజ్జుద్ చదివేవారు. ఖిలాఫత్ విధేయతలో గొప్ప ప్రామాణికముండెను. వచ్చిన ప్రతి మార్గదర్శనమును వెంటనే ఆచరించాలని అనేవారు. పవిత్ర ఖుర్‌ఆన్ గురించి లోతైన విద్య వుండెను. జమాఅత్ ఖలీఫాల పుస్తకములను పఠించేవారు. ధార్మిక అవగాహన చాలా విశాలముగా వుండెను. ప్రతి అంశము గురించి ప్రసంగించే నైపుణ్యం కలిగి వుండిరి. చాలా మంచి గుణవంతులు, అందరితో కలిసి మెలిసి వుండేవారు. ప్రతి శ్రేణి ప్రజలతో ప్రేమానురాగాలతో మాట్లాడేవారు. అవసరమున్న వ్యక్తుల, తమ క్రింది సిబ్బంది అవసరాలను తీర్చేవారు. ఖాదియాన్‌లోని ప్రతి ఒక్కరు వారిని పొగుడుతున్నారు. స్థైర్యము, కృతజ్ఞత భావము కలిగి వుండిరి. మృతులు వసియ్యత్ చేసి వుండిరి. వీరి జ్ఞాపకార్థం భార్యతో పాటు ఇద్దరు కుమారులున్నారు. వీరు జలాలుద్దీన్ నయ్యర్ సదర్ సదర్ అన్జుమన్ అహ్మదియ్యాహ్ గారి అలునిగా వుండిరి. రఫీఖ్ బేగ్ నాజిర్ బైతుల్ మాల్ ఖాదియాన్ గారిట్లు వ్రాసిరి. మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్యాహ్, జల్సా సాలానా కార్యలయములో వీరితో కలిసి 18 సం॥లు సేవలందించు అవకాశము లభించినది. వారు తమ ఆచరణ స్ఫూర్తితో తమతో పని చేసేవారిని తమ వెంటు తీసుకొని పని చేసేవారు. జల్సా సాలానా రోజులలో కూడ రాత్రి మూడు, నాలుగు గంటల వరకు కార్యాలయములో వుండేవారు. అతిథి నివాసములను పర్యవేక్షించేవారు. ఎక్కడైనా పొరపాట్లు కనిపించినచో వెంటనే వెళ్లి దానిని సరిదిద్దేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథులకు తగిన రీతిలో సేవలందించాలని సదా నొక్కి చెప్పేవారు. ఏవరైనా సేవకునితో పొరపాటు జరిగినచో వారు స్వయంగా క్షమాపణలు కోరేవారు. వీరి బావగారిట్లు వ్రాసిరి. నేను ప్రపంచములో ఎవరి పట్ల శత్రుత్వము పెట్టుకోలేదని మృతులు చెప్పేవారు. వకాలతె మాల్ తహ్‌రీకె జదీద్‌లోని ఒక ఇన్స్‌పెక్టర్ ఇట్లు వ్రాసిరి. వారు భారత్‌లోని రాష్ట్రాలలో అనగా కేరళ, తమిళనాడులో 75 రోజుల సుదీర్ఘ పర్యటన చేసిరి. ఈ సమయములో నేను అనారోగ్యానికి గురైనప్పుడు వారు నాకు తల్లిదండ్రుల వలె సేవలందించిరి. అల్లాహ్ తఆలా మృతునితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! వారి పిల్లలకు, భార్యకు సహనము, శాంతి ప్రసాదించుగాక! వారి పుణ్యములను కొనసాగించుటకు అనుగ్రహించు గాక!

మరో ప్రస్తావన మఖ్సూద్ అహ్మద్ భట్టి ముబల్లిఘ్ సిల్సిలహ్ ఖాదియాన్ గారిది. వీరు మే 18వ తేదీన 52 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. మృతులు అహ్మదియ్యాహ్ జమాఅత్ చార్‌కోట్, జిల్లా రాజోరీ, జమ్ము మరియు కశ్మీర్ రాష్ట్ర నివాసులు. వీరి సేవా కాలము 30 సం॥లు. అమీర్ లఖ్‌ణౌ జోన్‌గా తర్వాత ఒక సంవత్సరం ముబల్లిఘ్ ఇంచార్జి శ్రీనగర్‌గా సేవలందించు అనుగ్రహము లభించినది. 2017వ సం॥ నుండి మృతి చెందేంత వరకు పూర్తి ఖాజీగా అనగా కేంద్ర ఖాజీగానే సేవలందిస్తుండిరి. ఖజాలో చాలా వేగంగా, వినయముతో తమ విధులు నిర్వహిస్తుండిరి. డజన్ల కొద్దీ తీర్పులు వెల్లడించిరి. తమకు అప్పగించిన పనుల గురించి చాలా చింతించేవారు. గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యానికి గురైనప్పుడు ఆసుపత్రిలో వున్నప్పుడు సైతం తమ విధుల గురించి చాలా చింతన కలిగి వుండిరి. అందరితో కలిసి మెలిసి వుండేవారు, ఆనంద స్వభావికులు, ధైర్యవంతులు, విషయమును త్వరగా అర్థము చేసుకునేవారు. జీవిత సమర్పితులుగా వుండిరి. మృతులు వసియ్యత్ చేసిరి. వీరి జ్ఞాపకార్థం తల్లి, ముగ్గురు సోదరులతో పాటు భార్య, ముగ్గురు కుమార్తెలున్నారు. అల్లాహ్ తఆలా మృతునితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! వారి కుమార్తెలను అల్లాహ్ తఆలా రక్షించుగాక! వారి పుణ్యములను కొనసాగించుటకు అనుగ్రహించుగాక!

మరో ప్రస్తావన జావేద్ ఇఖ్బాల్ ఫైసలాబాద్ గారిది. 86 సంవత్సరముల వయసులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. వీరి కుమారుడు తల్హా జావేద్ ఇట్లు వ్రాసిరి. వీరి వంశములో అహ్మదియ్యత్ వీరి ముత్తాత (పడ్‌దాదా) బాబా చకీరహ్ గారి ద్వారా వచ్చినది. వారి పేరు వారి వృత్తి గిర్ని తయారు చేయుట, గిర్ని మరమ్మతు చేయట వలన చకీరహ్ అని ప్రసిద్ధి చెందెను. వీధులలో అరుస్తు తమ పని చేసేవారు. అప్పుడు ప్రచారమునకు మార్గములు ఏర్పడాలని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పద్యముల కొన్ని వరుసలను గట్టిగా చదివేవారు. అల్లాహ్ తఆలా కృపానుసారము నమాజులను క్రమం తప్పకుండా చదవడంతో పాటు చాలా పకడ్బందీగా తహజ్జుద్ నమాజ్ సలుపేవారు. తహజ్జుద్ చదవాలని, నమాజ్ సామూహికంగా చదవాలని కుటుంబ సభ్యులకు సైతం నొక్కి చెప్పేవారు. వాస్తవానికి ఇంట్లో సామూహిక నమాజుకు ఏర్పాట్లు చేసేవారు.

| పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు | ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో ప్రవక్త వచ్చియున్నాడు. కనుక విశ్వసింపుడు. ఇది మీకు మంచిది. అయినను మీరు నిరాకరించినచో భూమ్యా కాశముల యందున్న దంతయు నిశ్చయముగా అల్లాహ్‌దే. (నిసా: 171). |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

| పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు | ముందు విశ్వసించి, తరువాత విశ్వానరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాస రహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొం దించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి నరియైన మార్గమును చూపడు. (నిసా: 138) |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***

పవిత్ర ఖుర్ఆన్‌ను క్రమం తప్పకుండా ప్రతి రోజు పఠించేవారు. అనువాదము కూడ చదివేవారు. ఖుత్బా వినుటకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసుకునేవారు. కుటుంబ సభ్యులందరిని కూర్చోబెట్టుకొని ఎమ్.టి.ఏ.ద్వారా ఖుత్బా వినేవారు. ధార్మిక సేవ చేయాలనే ఉత్సాహము పిచ్చెక్కినంత వరకుండెను. 1984 సం॥ పరిస్థితుల తర్వాత జమాఅత్ ఆడియో క్యాసెట్ ద్వారా వర్తమాన ఖలీఫా ఖుత్బా అందించబడేది. అప్పుడు క్యాసెట్లు సంచిలో వేసుకొని జమాఅతులలో గ్రామ గ్రామానికి తెల్లి అందించేవారు. ఎమ్.టి.ఏ. మొదలైనప్పుడు తమ ఇంట్లో డిష్ పెట్టించుకొనిరి. ప్రజలను ఇంటికి పిలిపించి ఖుత్బా వినిపించేవారు. వీరి జ్ఞాపకార్థం తల్లితో పాటు భార్య అమ్తుల్ బాసిత్, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె వున్నారు. అల్లాహ్ తఆలా మృతునితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక!

మరో ప్రస్తావన గౌ॥ ఖదీజహ్ నవాజ్ గారిది. వీరు నవాజ్ అహ్మద్ మురబ్బి సిల్సిలహ్ గారి సతీమణి. ఏప్రిల్ 16వ తేదీన 36 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. వారి భర్త అయిన మురబ్బిగారు ఇట్లు వ్రాసిరి. వివాహమైన 16 సంవత్సరములలో నేను వారిలో అనేక విశిష్టతలను పొందాను. చాలా ధైర్యవంతులు, సహనశీలురు, సానుభూతిపరురాలు, త్యాగస్ఫూర్తితో నిండి వున్న మహిళ. ఉత్తమ తల్లి, విశ్వాసురాలైన భార్య. ఘానాలో ఎక్కడ అవాకశము లభించినా పిల్లలకు శిక్షణ తరగతులు నిర్వహించేవారు. తమ పిల్లలను తమ వద్ద కూర్చోబెట్టుకొని పవిత్ర ఖుర్ఆన్ చదివించేవారు. అత్తగారి బంధువులతో మంచిగా వ్యవహరించేవారు. ఎవరైనా కఠినంగా ప్రవర్తిస్తే వారికి తిరిగి సమాధానమివ్వక భరించేవారు, నాకు కూడ భరించాలని చెప్పేవారు. దుఆ చేయాలని చెప్పేవారు. పిల్లల శిక్షణ విషయములో కూడ చిన్న చిన్న విషయములను దృష్టియందుంచుకునేవారు. ఖిలాఫత్‌తో జోడించాలని తరచుగా పిల్లలకు ఖిలాఫత్ శుభములను చెప్పేవారు. పేదల పెన్నిధి, పుణ్యవంతురాలు. వీరి జ్ఞాపకార్థం భర్తతో పాటు ముగ్గురు పిల్లలు ఫరాద్ సఫీహ్ వయసు 13 సం॥లు, ఫైజియహ్ వయసు 8 సం॥లు, జారా వయసు ఒక్క సంవత్సరం వున్నారు. పిల్లలందరు అల్లాహ్ కృపానుసారము వఖ్ఫే నౌలో వున్నారు. అల్లాహ్ తఆలా వారి దుఆలను వారి పిల్లల హితం కొరకు ఆమోదించుగాక!, వారి స్థాయి అంతస్థులను పెంచుతు, క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక!

---ఖుత్బా సానియా----

ధర్మము అనగా నేమి? మన అల్లాహ్ చిట్టచివరి ఆశయం ఏమిటి? ఏ మార్గముల ద్వారా, ఏ విధానాల ద్వారా ఆ ఆశయాలను సాధించుకోగలము. అనే విషయాల గూర్చి పరిజ్ఞానము లేనివారు కొందరు కేవలం సంస్థలను స్థాపించడం, పాఠశాలలను నెలకొల్పడమే ధార్మిక అభివృద్ధికి తోడ్పడుతుంటాయని అంటుంటారు. అందులకే మనోవాంఛలను అంతము చేస్తూ, ముక్తిని ప్రసాదించు సెలయేరు వరకు చేరవేయుటకు అనువైన సత్సంబంధాన్ని, నిజాయితి, నమ్మకముతో, అల్లాహ్‌తో ఏర్పరచుకోవడమే ఈ జీవితపు (ధర్మపు) అసలైన ముఖ్యోద్దేశమని వారు గ్రహించాలి. కేవలం మానవుల అలంకరణ, ప్రయత్నముల వలన విశ్వాసపూరితమైన ఆ ద్వారములు తెరువబడవు. అంతేగాక మానవుడు సిద్ధించుకున్న తత్త్వము కూడ ఈ క్రమములో ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చలేదు. అందులకే అంధకార సమయంలో తన ప్రత్యేకమైన దాసుల ద్వారా అల్లాహ్ తాలా ఆ కాంతిని నిరంతరము ఆకాశము నుండి అవతరింప చేస్తుంటాడు. వాస్తవమునకు ఎవరైతే దైవము నుండి అవతరించబడుతారో వారే దైవముతో సత్సంబంధాన్ని నెలకొల్పుతారు.

ధర్మ వ్యతిరేకులు సమాజంలో నేడు ఒక ప్రశ్నను అధికముగా వ్యాపింప జేయుచున్నారు. లేదా సరైన మార్గదర్శనం లభించనందున వారు ధర్మము నుండి మరియు దైవము నుండి దూరమగుచున్నారు. ప్రశ్న ఏమనగా సద్గుణములున్నచో లేదా ప్రాపంచిక విద్య సద్గుణముల వైపు తీసుకెళ్లినచో ధర్మపు అవసరమేమున్నది? మీకు సద్గుణములు బోధించునని ధర్మము మరియు ధర్మవిశ్లేషకులు దావా చేయుచున్నారు. ధర్మమును ఆచరించకున్నను మాలో మంచి గుణములున్నవి, ధర్మమును విశ్వసించే వారికంటే ప్రాపంచికులలోనే సద్గుణములు అధికముగా గలవని కూడ అందురు. ప్రత్యేకముగా ఇస్లాంను ఈ కోణములో అపవాదనకు గురిచేయుచున్నారు.

ఇతర ధర్మములలోని అధికులు ధర్మము నుండి దాదాపు దూరమైనారు. ఒక ఇస్లాం మాత్రమే, అనగా ఇస్లాంను విశ్వసించే వారిలోని అధికులే తాము ధర్మమును విశ్వసించుచున్నామని ప్రకటించుకొందురు. ఆచరణ రహిత ముస్లింలు కూడ తాము ముస్లింలమని బహిరంగంగా ప్రకటించుకొందురు అందువల్లనే వాస్తవంగా ఇస్లాంపై దాడులు జరుగుచున్నవి. ధర్మము నుండి దూరము చేయుటకు వివిధ పద్ధతులను, విభిన్న విధానములను ప్రవేశ పెట్టి మన బాలలు, నవయువకుల ఆలోచనలను కలుషితము చేయుటకు కృషి చేయుచున్నారు. ప్రత్యేకంగా పాశ్చాత్య దేశాలలో ఏ విద్యా విధానమైతే ఆచరణలో గలదో, అందులో అన్వేషణ, పరిశోధనల గూర్చి అధిక శ్రద్ధను చూపడం జరుగుతుంది. ఇది చాలా మంచి విషయం, ఇలా శ్రద్ధ చూపవలెను. కాని ఇందుకు సరియైన పద్ధతులు కూడ ఉండవలెను.

ఏమైనప్పటికి నవయువకులు లేదా యవ్వనములో అడుగిడుచున్న బాల బాలికలు తమ మేధస్సులో తలెత్తిన రక రకాల ప్రశ్నల పరిష్కారం కొరకు కుటుంబీకుల లేదా తల్లిదండ్రుల వద్దకు వచ్చినప్పుడు, వారి తల్లిదండ్రులు వారి ఆర్థిక, సామాజిక అవసరాలలో నిమగ్నమైనందున ప్రశ్నలకు సమాధానములిచ్చే సమయం ఉండనందున లేదా వారికి సమాధానములు తెలియని మూలంగా వారి ప్రశ్నలకు సమాధానాలిచ్చుటకు బదులు కొన్ని సంధర్భాలలో వారిని నిశ్శబ్దపరుచుటకు ప్రయత్నింతురు. తద్వారా యవ్వనములో అడుగిడుచున్న బాలలో ధర్మము ఇస్లాం అయినను దాని ప్రకటన సత్యమైనను, అన్ని సమస్యలకు పరిష్కారము గలదని ప్రకటన ఉన్నప్పటికి నేటి కాలము ప్రకారము పరిష్కారము లభించడం లేదు, సమాధానము తెలియడంలేదు. లేదా పెద్దల ఆచరణ, పిల్లలకు ఇవ్వబడుచున్న బోధనలో వ్యత్యాసం ఉండడం వలన పిల్లలు కొంత కాలము వరకు బోధనను విని మౌనముగా యుందురు. కాని స్వాతంత్ర్యము లభించగానే ధర్మము నుండి దూరమగుదురు. తదుపరి ధర్మము నుండి దూరం తీసుకెళ్ళేవారి చేతిలో చిక్కెదరు. ఇందు మూలంగానే ఇస్లాం అందమైన విద్యను, సజీవ దైవాన్ని కల్గియున్నను నేడు ముస్లిములలో కూడ ధర్మమును, దైవాన్ని వ్యతిరేకించే వారు ఎందరో యున్నారు.

ఇలాంటి పరిస్థితులలో మనము ఏ విధముగా ధర్మమును అనుసరించగలము, మన సంతానమును ఏ విధముగా కాపాడుకోగలము అని మనలో మనము తప్పక ఆలోచించు కొనవలెయును. ఇస్లాం పరిపూర్ణమైన ధర్మమనుటలో మరియు అనేక సమస్యలకు పరిష్కారం చూపినదనుటలో ఎలాంటి సందేహము లేదు. పవిత్ర ఖుర్ఆన్ ఒక సంపూర్ణమైన, సమస్తమైన గ్రంథము. మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ గ్రంథపు సమగ్రమైన ఆదర్శంను తమ జీవితం ద్వారా చూపించడం జరిగినది. వారి ఆదర్శ ప్రదమైన జీవితం వలనే వారి అనుచర వర్గంలో కూడ ఒక విప్లవం నెలకొన్నది. వారు ధర్మమును గ్రహించిరి, సద్గుణములను అలవర్చుకొనిరి.

| హదీస్ వాఖ్యములు | "ఎవరైతే నాకు సలాంలు పంపుతారో వారికి సమాధానం ఇవ్వడం కొరకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపిస్తాడు. తద్వారా నేను వారి సలాంకు ప్రతి సలాంను పంపగలను" |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad

దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*

అంతేగాక ప్రాపంచిక అభివృద్ధిని కూడ సాధించిరి. అయినను వారు ప్రతి ఒక్కదానిని అనగా ధర్మమునకు ఏంతటి ప్రాధాన్యత నివ్వవలెను?, సద్గుణములను ఎచట నుండి పొందవలెను?, ప్రాపంచిక అభివృద్ధి అనగా ఏమిటి? వాటి వాటి స్థానమును కూడ తెలుసుకునే అనుభవమును కూడ పొందిరి.

కావున మన యువకులు, యవ్వనంలో అడుగు పెట్టు బాలలు మరియు ప్రత్యేకించి పెద్దలు గుర్తుంచుకొనవలసిన విషయం ఏమనగా రాబోవు తరాలను సంరక్షించు కొనవలసిన బాధ్యత మనపైనే గలదు. అందుకోసం మనము ధర్మము యొక్క అవసరమును, ప్రాపంచిక అభివృద్ధిని, సద్గుణముల అవలంభనను తెలుసుకొనుటకు ప్రయత్నించ వలెను. మరల వాటికి అనుగుణంగా మన జీవితాలను మరల్చుకొనవలెయును. పెద్దలు ఈ సూక్ష్మాంశమును గ్రహించినట్లయితే భావితరాలను సంరక్షించుకోగలము. యువకులు ఈ సమగ్రాంశాన్ని అర్థంచేసుకున్నట్లయితే ధార్మికముగా , ప్రాపంచికముగా అభివృద్ధి చెందు మార్గములు వారిపై తెరువబడును. అంతేగాక ఇస్లాం యొక్క విద్య ఎంతో సుందరమైనదనే అంశం మరియు ఆ విద్యను వ్యతిరేకించేవారు అసత్యులని కూడ వారికి తెలియును.

అధర్మికులు, ధార్మిక వ్యతిరేకులు నేడు అధికముగా ప్రజలలో లేవనెత్తుతున్న ఈ సమస్య క్రొత్తది కాదు. గతంలో కూడ అప్పుడప్పుడు ఇలాంటి ప్రశ్నలను సంధించేవారు. ధర్మముపై క్రమంగా ఆరోపణలు చేయువారు ఇలాంటి సమస్యలను, వీటికి అనుకూలమైన ఇతర విషయాలను లేవనెత్తుతారు. తద్వారా ధర్మముపై వారు చేయుచున్న ఆరోపణలు సరైనవే అని ప్రజలు విశ్వసించు చుందురు. ఎందుకనగా వారు ఏనాడు కూడ ధర్మమును సరిగా అర్థం చేసుకొనుటకు ప్రయత్నించలేదు. వారికి తోడుగా కొందరు పేరు, ప్రఖ్యాతలు గాంచిన ఉలమాలు వారి స్వీయకల్పిత తప్పుడు పరిష్కారముల వలన లేదా సరైన ధార్మిక అవగాహన లేకున్నను విద్యావంతులైన యవతను మిక్కిలి సమస్యలలోనికి నెట్టుచున్నారు. ఈ కాలములో ఈ సమస్యలు, చిక్కుల నుండి రక్షించుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అల్లాహ్ పంపి మన పై ఉపకారము చేసెను. వీటిని అర్థము చేసుకునే ప్రతిభను వారు అలైహిస్సలాం మనలో కల్పించిరి. ఈ సమస్యలను అర్థము చేసుకొని పరిష్కరించుకొనుటను మనపై సులభము చేసిరి. ఒకసారి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు ప్రవర్తనల దిద్దుబాటు, బాహ్య ప్రగతి, ధర్మము మధ్య సంబంధమేమిటి? వాటిని ఇస్లాం ఏ కోణములో చూడును ? దీని వాస్తవికతను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ విధముగా తమ ఆచరణల ద్వారా మనకు వివరించిరి ? అనే అంశములపై ఖుత్బా ఇచ్చిరి. నేను తెల్పినట్లు వారు వారి ప్రసంగంలో వీటిని గూర్చి చర్చించుచు విపులముగా వివరించిరి. వారి ప్రసంగం నుండి ప్రయోజనం పొందుతు నేను ఆ అంశములను మీ ముందు ప్రవేశపెట్టెదను.

మనము ప్రపంచానికి ఈ విషయాన్ని చాటుతాము, వాస్తవానికి ఇది సరైనదే. ఇస్లాం ధర్మపు ఘనత ఏమనగా దానిని అల్లాహ్ తాలా మానవుని అస్తిత్వమునకు అనుగుణంగా నిర్ధారించి అవతరింపజేసెను. ఇస్లాం సహజమైన ధర్మమను విషయమును దృష్టియందుంచుకొని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహ్ అనుహ్ ఈ విధముగా ఉపన్యసించిరి.

ధర్మము, సద్గుణములు, మానవుని శరీరముతో ముడిపడియున్న అవసరాలన్నియు పరస్పరము పెనవేసుకొని యున్నాయి, కావున వీటిని వేరు చేయుట కష్టతరము. అనగా ఏవరైతే ధర్మమును విశ్వసించుదురో వారు సద్గుణములను ధర్మమునుండి వేరుగా భావించరు. అంతేగాకా ధర్మము నా ప్రపంచము అవసరము తీర్చినందున. ఇవి నా అవసరములు కావు అని కూడ అనలేదు. ఒకవేళ ప్రతి ఒక్కరు నాకిప్పుడు ఏ అవసరము లేదని ఆలోచించినచో ప్రపంచ ప్రగతి చక్రం నిలిచిపోవును. అనగా ఇవన్నియు పరస్పరము అనుబంధమై యున్నవి. ధర్మము కూడ, సద్గుణములు కూడ, ప్రాపంచిక ప్రగతి కూడ, అయినను వీటిలో తేడా కూడ యున్నది. ధర్మమును నమ్మనివారు మంచి సద్గుణములు, ప్రాపంచిక ప్రగతిని కూడ, మానవుని అవసరమని తెల్పుచు తప్పించుకొందురు. కాని ఒక స్వచ్ఛమైన ముస్లిం ధర్మపు అవసరం తప్పక గలదని, దేవుని వద్దకు చేరుటకు అదే సరైన మార్గమును చూపునని అంగీకరించును.

మనము వీటికి ఎంతటి ప్రాముఖ్యతను ఇవ్వవలెను, వాటిని పరస్పరం ఏ విధముగా జోడించవలెను అనునది కేవలం మన ఆలోచనలలోని వ్యత్యాసం మాత్రమే, ఇతర ధర్మములు నిర్జీవమగుచున్నవి. వాటిని పరస్పరము జోడించునది కేవలం ఇస్లాం మాత్రమే. కాని ముస్లిములు ధర్మ వాస్తవికతను సరిగ్గా అర్థము చేసుకోలేక తప్పుడు దారిని అనుసరించుచు సద్గుణాలకు చెందిన విషయాలను, ప్రాపంచిక విషయాలను ధర్మముతో జోడించి ధర్మమును అందముగా తీర్చిదిద్ది, ధర్మము వైపు ఇతరులను ఆకర్షించే బదులు ధర్మము నుండి దూరము చేయుటకు కారకులగుచున్నారు. నమాజ్‌లు, ఉపవాసాలను విడనాడి ఆచారములు, ప్రాపంచిక అవసరాలను అనగా సంస్థల నియామకం, సభల నిర్వాహననే మా దృష్టిలో ఇస్లాంలోని భాగాస్వామ్యాలని వాటిలో పాల్గొనని వారు అవిశ్వాసులని, మార్గ భ్రష్టులని సహజంగా ఉలమాలు ప్రకటనలు చేయుచుచుందురు.

నేడు వీటినే మనము ముస్లిం దేశాలలో వీక్షించుచున్నాము. అంతేగాక ఈ అంశం అవిశ్వాసులు, మార్గ భ్రష్టుల నుండి ముందడుగు వేయుచు యుద్ధములకు కూడ దారితీయును. అన్ని వర్గాల వారి ఫత్వాలు కలవు. అందుకే వివిధ ఉగ్రవాద సంస్థలు తమ కల్పిత ఇస్లాంను ఇతరులపై రుద్దుటకు తమ ప్రవర్తనల, బూటకపు చట్టములు రచించి, రక్తపాతమునకు పాల్పడుచున్నారు. యమన్‌లో, ఇరాక్‌లో, అఫ్ఘానిస్థాన్‌లో, పాకిస్థాన్‌లో ధర్మము పేరున చేసిన వారి స్వీయ చట్టాలే వారిని బలి తీసుకొంటున్నాయి. యమన్ మరియు ఇరాక్‌లో ఏ ఏ ప్రఖ్యాతి గాంచిన ఇస్లామి ప్రభుత్వాలున్నాయో అచటి నుండి ఒక ఫ్రెంచ్ జర్నలిస్ట్ కొన్ని రోజుల నివాసం తదపరి రావడం జరిగినది. నేను గతంలో కూడ ఈ విషయంను తెలియపర్చితిని. అతను అచట కొన్ని సన్నివేశాలు చూసి, వారి ఆచరణలను తిలకించి, వారి చట్టాలను చూసి, అతనికి గల ఇస్లామి జ్ఞానం, ఖుర్ఆన్ మరియు హదీస్ విద్యను అనుసరించి అచటి నివాసులను మీరు చేయుచున్న పనులు ఖుర్ఆన్ మరియు హదీస్‌లకు భిన్నంగా ఉన్నాయని ప్రశ్నించగా అచటి పేరుగాంచిన ప్రభుత్వ అధికారులు, సంస్థల నాయకులు, మొదలగువారు మాకు ఖుర్ఆన్, హదీస్‌ల పరిజ్ఞానం లేదు కాని మా చట్టం మాత్రము ఇదే, దీనిని అనుసరించే మేము నడుచుకొంటాము. అని సమాధానం ఇవ్వడం జరిగినది. ఈ విధముగా వారు ఇస్లాంనకు భగం కల్గించుచున్నారు.

యమన్‌లో జరుగుచున్న దాడులకు కారణం తమ ఇష్టానుసారం తీసుకున్న నిర్ణయాలకు మతము రంగు రుద్ది అమాయకులపై వైమానిక దాడులు చేయుటయే. మొదటి వర్గం తప్పిదంలో ఉండగా, రెండవ వర్గం కూడ తప్పిదంలో పడిపోయినదనుట సరైనదే. కాని అన్యాయంగా అమాయకులను బలి తీసుకోవడం దానికి సరైన పరిష్కారం కాదు. ఒక వేళ మనము ఇస్లాం చరిత్రను పరిశీలించినచో మన ముందుకు వచ్చు ఫలితం, నేడు జరుగుచున్నది కూడ ఇదే ఫలాన మౌలానా గారి సిద్ధాంతము వేరు, ఫలానా ఆలిమ్ గారి సిద్ధాంతం వేరు. అనగా ప్రతి ఒక్క మౌలానా, ఆలిమ్ తమ తమ సిద్ధాంతాలను వేరు వేరుగా రూపొందించుకున్నారు. ఈ విధముగా ఇస్లాంనకు మరియు వీరు ఆచరించుచున్న ఇస్లాంనకు ఎలాంటి సంబంధము లేకుండా పోయినది. అందుకే ఈ ఉలమాలను, ఫత్వా జారి చేయు ముఫ్తీలను అనుసరించి అధిక ముస్లిములు కూడ ఇస్లాంనకు దూరమైనారు. ఆధ్యాత్మికత మరియు ధర్మము పేరున ఏమి జరుగుతుందో ఎవరికి అంతు చిక్కటం లేదు.

దీనికి భిన్నంగా మరో వైపు హేతువాదులు, పాశ్చత్య దేశస్థులు ఆధ్యాత్మికతను, సద్గుణములను ప్రాపంచిక భాగాలుగానే నిర్ధారించుటకు ప్రయత్నించు చున్నారు. ఉదా॥ దైవవాణిపై చర్చించినట్లయితే అది కేవలం మానవుని ఆచరణలోని ఒక భాగముగా పేర్కొనుచున్నారు. ఒక వేళ సద్గుణాలపై చర్చినట్లయితే వాటి వలన మానవునికి ప్రాపంచిక ప్రయోజనం కలుగును. కనుక సద్గుణాలు కూడ ప్రపంచపు భాగమేనని పేర్కొనుచున్నారు. ఒక వేళ ధర్మమును గూర్చి మాట్లడినచో నిరక్షరాసులు, నామ మాత్రపు

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL / 2016 / 68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 01, JUL 2021 Issue No. 26.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

విధ్యనభ్యసించిన వారు దీని సహాయంతో కొన్ని తప్పుల నుండి తమను తాము రక్షించుకొనుటకు ఉపయోగించుకునే సాధనమని వాధించుచున్నారు. అనగా ఒక వేళ ధర్మము పేరుపైన ప్రజలకు ఏమైన న్యాయం చేకూరుతుందా అని చూసినట్లయితే ధర్మపు భయం వలన అది కేవలం కొంత వరకు సద్గుణాలను నేర్పుతుంది. అది కూడ సరైన ధర్మమును ఎంచుకున్నచో సాధ్యమగును. కాని ఎవరైతే సద్గుణాలను కలిగియున్నారో వారికి ధర్మమును స్వీకరించవలసిన అవసరం ఏమిటి ? అనునదే వారి చివరి వాదన.

కాని క్షుణ్ణంగా పరిశీలించినచో ప్రాపంచికము, సద్గుణము, ధర్మములు ఎంతటి సామీప్యమును కలిగియున్నవనగా ఒక సాధారణ మానవుడు ఒక దాని హద్దు ఎక్కడ ప్రారంభమగుచున్నదో, ఎక్కడ ముగియుచున్నదో తెలుసుకోవడం చాలా కష్టమని తెలియుచున్నది. దీనిని అర్థము చేసుకొనుటకు మనము ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర జీవితమును గమనించవలెను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాపంచిక సంస్కర్త, ప్రవర్తనల సంస్కర్త, ఆధ్యాత్మిక సంస్కర్తగా కూడ నిల్చిరి. వారి (సల్లల్లాహు అలైహి వసల్లం ) పవిత్ర జీవితములో ఇవన్నియు కలిగియుండెను. ఒక వైపు అద్దుఆ ఉ ముఖ్ఖల్ ఇభాదతి (దుఆ ప్రార్ధనకు మూలము) అన్నచో మరో వైపు ఆధ్యాత్మిక పరిపూర్ణతకు కూడ ప్రాధాన్యతనిచ్చేవారు. కేవలం నమాజ్ సల్పగానే బాధ్యత తీరిపోయినది అనునట్లుగా కాకుండ దాని ఉన్నత శిఖరాన్ని కూడ చేరుకొనవలెను. ఆధ్యాత్మికతను పెంపొందించుకొనవలెను. దుఆ యెక్క అనుబంధం అల్లాహ్ మరియు భక్తుని మధ్యలో తల్లికుమారుల వలే ఉండును. దుఆ యెక్క అర్ధం సహాయం కోరడం. సహాయం ఆశించు వ్యక్తి ఎవరైన తనకు సహాయం చేయునని నమ్మకం కలిగినప్పుడే సహాయం కోరుకుంటాడు. ఎవ్వరు కూడ శత్రువుల నుండి సహాయాన్ని ఆశించరు. ఎప్పుడైతే మనము దుఆ చేయుదుమో, లేదా చేయలనుకుంటామె అప్పుడు మన దృష్టి వీటిని పరిక్షించుకొనవలెను.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ప్రకారం దుఆలో మూడు విషయములు తప్పక యుండవలెను. ఒకటి నా దుఆ ఆమోదించబడునని హృదయములో నమ్మకముండవలెను. రెంవడవది నేను యాచించుచున్న అస్థిత్వంలో సహాయము చేయు శక్తి గలదని నమ్మకముండవలెను. మూడవది సహజ ఆకర్షణ, అనురాగము. (అనగా అల్లాహ్ తాలా వైపు, లేదా ఏవరినైతే ఇష్టపడుచున్నారో వారివైపు) ఈ ఆకర్షణ మానవున్ని ఇతరుల ఇష్టాల నుండి తమ ఇష్టసఖి వైపు మరల్చునటువంటి స్వభావం కలిగి ఉండాలి, ప్రారంభపు రెండు విజ్ఞానాంశాలే. నేను ఎవరినైతే సహాయమును కోరుచున్నానో వారు సహాయం చేస్తారని ఒక వేళ నమ్మకమే లేనట్లయితే లేదా నేను ఎవరినైతే సహాయంను ఆర్జించుచున్నానో వారికి సహాయం చేయు శక్తి ఉన్నదనే విశ్వాసమే లేనట్లయితే అలాంటి వారిని సహాయం ఆర్జించడం మూర్ఖత్వం అవుతుంది. అట్టి స్థితిలో దుఆ వృధా అవుతుంది. మూడవ విషయం ఏమనగా సహజత్వం, లేదా ఇతరుల నుండి దృష్టి మరల్చి కేవలం ప్రేమించే వారి వైపే శ్రద్ధ చూపే సహజమైన ప్రేమ కావలెను. ఇందుకోసం తల్లి, పిల్లల ఉదాహరణలు పైన తెల్పినట్లు గలవు. పిల్లలకు తల్లితో సహజమైన అనుంబంధముండును, ఆమెలో సహాయపు శక్తి యున్నను, లేకున్నను సహాయమునకు తల్లినే పిలుచెదరు. సముద్రంలో మునిగిపోయే బిడ్డ కూడ తల్లికి ఈత రాదని తెలిసినను తల్లి దగ్గరున్నచో తల్లినే పిలుచును. మరొకరిని పిలువడు. ఇదొక సహజ బంధము. దీనిని గురించి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అద్దుఆ ఉ ముఖ్ఖల్ ఇభాదతి అనిరి. అనగా దుఆ లేనిచో మానవ విశ్వాసము పూర్తి కాదు. కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు దేవుని, మానవుని మధ్య గల బంధమును తల్లి బిడ్డల బంధమనిరి. అందుకే మీరు కనులు మూసుకొని అతనివైపు వెళ్ళుము, అతని వైపే పరుగెత్తుము.

రెండవ విషయము ప్రవర్తనలు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితములో అతి సూక్ష్మమైన ప్రవర్తన విషయములు గలవు. అతిసూక్ష్మదృష్టితో చూసేవారు కూడ వాటిని అర్థము చేసుకోలేరు. వాటి వరకు చేరుటకు, వాటిని ఆర్ధం చేసుకొనుటకు వారి మార్గదర్శనము తప్పనిసరిగా కావలెను.

ఉదా॥ భార్యలతో సత్ప్రవర్తనతో మరియు అనురాగముతో వ్యవహరించుట. గృహ పరిసరాలను సంతోషకరముగా ఉంచుటకు ఇవి తప్పనిసరిగా అవసరం. ప్రాథిమిక లక్షణాలలో ఇది ఒకటి. భార్యల విషయంలో వారు సల్లల్లాహు అలైహివసల్లం ఎలాంటి జాగ్రత్తలు తీసుకొనేవారో ఈ సన్నివేశాల ద్వారా తెలుస్తుంది. వారి గూర్చి ఇలా వ్రాయబడినది. ఎప్పుడైన వారి శ్రీమతులలో ఎవరైన ఏదైన పాత్రతో మంచి నీరు త్రాగినచో వారు కూడ మంచినీరు త్రాగవలసినచో వారి శ్రీమతి ఎచట నోటిని ఉంచి నీరు త్రాగినదో వారు కూడ అచటనే నోటిని ఉంచి నీళ్ళు త్రాగేవారు. ఇది చాలా చిన్న విషయమే కాని దీని ద్వారా తెలుయు విషయం ఏమనగా మానవుని ప్రేమ కేవలం పెద్ద, పెద్ద విషయాల ద్వారానే కాక చిన్న చిన్న విషయాల ద్వారా కూడ తెలియపర్చవచ్చును. వారి సల్లల్లాహు అలైహి వసల్లం జీవితమును చదివినచో ప్రవర్తనల పెద్ద పెద్ద సమస్యలలో కూడ వారు ఎటువంటి బోధన, ఎటువంటి ఉదాహరణ చూపిరనగా వారు జీవితాంతం ప్రవర్తనలనే చదివి, ప్రవర్తనలనే బోధించిరని తెలియవచ్చును. మానవజాతుల మధ్య సంబంధాలు, బంధువుల మధ్య గల సంబంధాలు, వ్యక్తిగత ప్రవర్తనల వివరములు, అసత్యము, అనుమానము, మోసము నుండి దూరముండు విషయాలలో కూడ వారి ఆదర్శము, సంపూర్ణ బోధన గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు చూపిన ఆదర్శమును మరొకరు పాతిక జీవితములు పొంది కూడ చూపలేరు.

మూడవ విషయము ప్రాపంచికము. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయములో కూడ మనకు మార్గదర్శనమును చూపినారు. అనగా సామాజిక జీవితములో విశాల రహదారుల, స్వచ్ఛమైన నీటి ఏర్పాట్లు, నగరములు, నూతన జనావాసములు ఏర్పాటు చేయుటకు పెద్ద పెద్ద ఇంజనీర్లు ఆలోచించుదురు, కాని వారు ఈ ఆంశంలో కూడ మనకు మార్గదర్శనము చేసిరి. రహదారుల పరిశుభ్రత వైపు మన దృష్టిని మరల్చిరి. గృహములను విశాలముగా, గాలి వచ్చే విధముగా నిర్మించుకొనమని మనకు తెలియపరిచిరి. సర్వ ప్రాపంచిక విషయముల వైపు వారు మనకు మార్గదర్శనం చేసిరి. ప్రభుత్వ, నాగరిక, సామాజిక, వ్యాపార, కర్మాగార విషయములలో అన్ని రంగాలలో మనకు మార్గదర్శనము చేసిరి. వీటిని గురించి చాలా వివరములు వారి జీవితములో మనకు కనిపించును.

ఉదా॥ వారిని గూర్చిన ఒక సంఘటన ఇలా ప్రస్తావించబడినది. కొందరు భూస్వాములు వారి వారి ఖర్జూర తోటలలో ఆడ, మగ ఖర్జూర చెట్ల పుప్పడిని కలుపసాగిరి. ( ఖర్జూర చెట్లు ఆడ, మగవి వేరు వేరుగా ఉంటాయు) అచటి నుండి ప్రవక్త గారు వెళ్ళుచు అలా వాటిని కలప వలసిన అవసరం ఏమిటి ? గాలికి ఆ ఆడ, మగ రెండు పరస్పరం కలుసుకొంటాయి కదా! అని సలహా ఇచ్చిరి. ఈ సలహా పై రైతులు ఆ సంవత్సరం లేదా తదుపరి సంవత్సరం వాటిని కలపడం వదిలివేసిరి. దాని వలన దిగుబడి చాలా తక్కువగా వచ్చెను.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz